RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 157 బుధవారం 25-6-2025 పేజీలు : 08

## విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

# 'పదవులు ఊడుతాయి.. జాగ్రత్త'


- పిసిసి నూతన కార్యవర్గానికి సిఎం రేవంత్ వార్నింగ్
- క్రమ శిక్షణతో పని చేయకపోతే పదవులు ఊడుతాయి
- పిసిసి నూతన కార్యవర్గానికి సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక
- డి-లిమిటేషన్తో నియోజకవర్గాలు పెరుగుతాయి
- మహిళా రిజర్వేషన్లూ రానున్నాయి
- జమిలి ఎన్నికలూ అంటున్నందున



హైదరాబాద్: 'మీరంతా కష్టపడి పని చేయకపోతే%పదవులు ఊడుతాయి' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) నూతన కార్యవర్గాన్ని సున్నితంగా హెచ్చరించారు. పిసిసి నూతన కార్యవర్గ సమావేశం మంగళవారం గాంధీ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ఏఐసిసి నాయకురాలు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వానికి-పార్టీకి మధ్య వారధులు మీరేనని నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి అన్నారు. పార్టీ కోసం కష్టపడకుండా పదవులను అలంకారంగా పెట్టుకునే వారిని తప్పించాలని ఆయన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్కు సూచించారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వారికే, బరువు మోసిన వారికే గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు.

పార్టీ పదవులను చిన్న చూపు చూడరాదని, ఈ పదవే మీకు భవిష్యత్తులో ఉపయోగపడుతుందని ఆయన వారికి సూచించారు. వచ్చే ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధించాలంటే ఇప్పటి నుంచే అందరూ కష్టపడి పని చేయాలని, ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తెలియజేయడానికి మీరే వారధులు, సారధులు కావాలని ఆయన ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా భవిష్యత్తుల్లోనూ అధికారంలోకి రావడానికి మీ చేతుల్లోకి తీసుకోవాలని, అప్పటి వరకూ తనదే బాధ్యత అని అన్నారు. కష్టపడినందుకే తనకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి పదవి వరకూ ప్రమోషన్ లభించిందని అన్నారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఇతర మంత్రులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారేనని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నిర్మలా జగ్గారెడ్డికి పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థకు చైర్పర్సన్గా నియమితులయ్యారని ఉదహరించారు. అక్కడే ఉన్న జగ్గారెడ్డి ఏదో సైగ చేస్తుంటే ఇందులో మీ రెకమండేషన్ ఏమీ లేదని ముఖ్యమంత్రి అనడంతో అందరూ నవ్వారు. జమిలి ఎన్నికల గురించి కేంద్రం అంటున్నది కాబట్టి మీరంతా సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. బట్టలు డ్రై-క్లీనిక్ ఇచ్చామనో, ఇస్త్రీ షాపులో ఇచ్చామనో అవి వేసుకుని వస్తామంటే పుణ్యకాలం కాస్త దాటిపోతుందని ఆయన వారిని అప్రమత్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, దీంతో నియోజకవర్గాలు పెరుగుతాయని, మహిళా రిజర్వేషన్లూ వస్తాయి కాబట్టి అపమత్తంగా ఉంటూ, తమ వెంట నడవాలని ముఖ్యమంత్రి నూతన కార్యవర్గానికి సూచించారు. తాము అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని ముఖ్యమంత్రి వివరించారు. బిఆర్ఎస్ అధికారంలో

మిగతా 2లో



## బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు : సీఎం చంద్రబాబు

వెలగపూడి : సచివాలయం లో ఈరోజు ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఏపీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అజెండా అంశాల అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై అనుమానాలు నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. తెలంగాణకు ఉన్న అన్ని అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నామన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం లేదన్నారు. తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్ప లేదన్నారు. పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలు అంతా మాట్లాడాలన్నారు. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారన్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉందన్నారు. అమరావతిలోని సచివాలయంలో మంగళవారం (జూన్ 24) జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా అమరావతిలో రెండో విడత భూసేకరణ, పేదల సంక్షేమ పథకాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు, విద్యా-ఆరోగ్య రంగాల అభివృద్ధికి కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 42 అంశాలపై తీర్మానాలు పాస్ అయ్యాయి. రాజధాని అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, 44,000 ఎకరాల భూసేకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ భూముల్లో గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్, ప్రపంచ

మిగతా 2లో



## అది ఫేక్ వీడియో అంటారా?...

## జగన్పై షర్మిల ఫైర్

-నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

-జగన్ పర్యటనలో సింగయ్య మృతి ఘటనపై తీవ్ర ఆవేదన, బాధ్యత జగన్దేనని ఆరోపణ

-జగన్కు నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నల వర్షం

హైదరాబాద్ :ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నాడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ జగన్ ప్రజలను వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషాద ఘటనపై షర్మిల స్పందించారు. జగన్ కారు సైడ్ బోర్డుపై నిలబడి ప్రయాణించడం మొదటి తప్పని, ఆయన షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు.

## పవన్ కల్యాణ్ పోటీ చేయడం కాదు.. ప్రచారమే అక్కడ స్టాలిన్ పాలనకు ముగింపు పలుకుతుంది!:



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్పై తమిళనాడు మంత్రి, డీఎంకే నేత శేఖర్ బాబు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏ.ఎన్.ఎస్. ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్ చెన్నై నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే గెలవగలరా? అని శేఖర్ బాబు ప్రశ్నించడాన్ని ప్రసాద్ తప్పుబట్టారు. పవన్ పోటీ చేయనవసరంలేదు... కొళత్తూరు నియోజకవర్గంలో ఆయన ప్రచారం చేస్తే చాలు... అక్కడ డీఎంకే ఆధిపత్యానికి ముగింపు పలకడంలో ఆ ప్రచారం నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ప్రసాద్ అన్నారు. ముందుగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ గెలుపుపై దృష్టి సారించాలని శేఖర్ బాబుకు ఆయన సవాల్ విసిరారు. గతాన్ని గుర్తుచేస్తూ, 2011 అసెంబ్లీ ఎన్నికల్లో ఎం.కే. స్టాలిన్ కొళత్తూరులో కేవలం 2,734 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొందారని ప్రసాద్ గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో స్టాలిన్కు 68,677 ఓట్లు (48.35 శాతం) రాగా, ఏఐఏడీఎంకే అభ్యర్థి సైదై దురైస్వామికి 65,943 ఓట్లు (46.43 శాతం) వచ్చాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని శేఖర్ బాబు మరచిపోయారని ఎద్దేవా చేశారు. డీఎంకే ప్రజాదరణ తగ్గుతుంటే, శేఖర్ బాబు ఇలాంటి సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పవన్ కల్యాణ్ పోటీ చేసినా, చేయకపోయినా 2026లో కొళత్తూరు, బీజేపీ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) డీఎంకేను ఓడించే మొదటి నియోజకవర్గం అవుతుందని ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి కొళత్తూరులో ఒక సాధారణ బీజేపీ కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని ఓడించగలరని, బీజేపీ ఇటీవలి ఎన్నికల పనితీరే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక సమన్వయంతో 2026 ఎన్నికలకు ఎన్డీయే తీవ్రంగా సన్నద్ధమవుతోందని, కొళత్తూరును బీజేపీ ఎన్నికల పురోగతికి కీలక లక్ష్యంగా గుర్తించామని ప్రసాద్ తెలిపారు. మదురైలో ఇటీవల

మిగతా 2లో



2లో

## డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక.. దాడులపై ఇజ్రాయెల్ ప్రకటన

## పదేళ్ల కెసిఆర్ పాలనలో వ్యవసాయం పండగయింది



హైదరాబాద్ : దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దండగైన వ్యవసాయం, పదేళ్ల కెసిఆర్ పాలనలో పండగయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో మళ్లీ దండగయిందని విమర్శించారు. రూ.10 వేల రైతుబంధు స్థానంలో రూ.15 వేలు రైతుభరోసా ఇస్తామని ఓట్లు దండుకుని .. రూ.12 వేలకు కుదించడం సంబరమా..? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రైతుభరోసా రెండు సార్లు ఎగ్గొట్టి ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం ఆగమేఘాల మీద డబ్బులు వేయడం సంబరమా..? అని నిలదీశారు. వ్యవసాయం అంటే రైతుభరోసా

మిగతా 2లో

## ఉగ్రవాదుల్లాగా నా పై నిఘా పెట్టారు: ఎంపి ఈటెల

- మా కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు
- రిటైర్డు అయిన ప్రభాకర్ రావుకు కీలక పదవి ఎలా కట్టబెట్టారు



2

## ఇక త్రివిధ దళాధిపతికి కీలక అధికారాలు...



దేశ రక్షణ వ్యవస్థలో కీలకమైన సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. త్రివిధ దళాల (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్) మధ్య మరింత సమన్వయం, సమైక్యత సాధించే దిశగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్కు మూడు సేవలకూ కలిపి ఉమ్మడి ఆదేశాలు, సూచనలు జారీ చేసే అధికారాన్ని అప్పగించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంతకుముందు, రెండు లేదా అంతకంటే ఎక్కువ సేవలకు సంబంధించిన సూచనలు లేదా ఆదేశాలను

మిగతా 2లో

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 25 జూన్ 2025

# 'పదవులు ఊడుతాయి.. జాగ్రత్త'

ఉన్నప్పుడు పిఎస్‌సిను దళారీల అడ్డాగా మార్చారని ఆయన ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని, తాజాగా రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తునిస్తున్నామని, స్పోర్ట్ యూనివర్సిటీని చేపట్టామని ఆయన తెలిపారు.సామాజిక, ఆర్థిక కార్యక్రమాల్లో భాగంగా తాము కులగణన చేపట్టి బిసిలకు రిజర్వేషన్లు చేపట్టి ప్రధాని నరేంద్ర మోదీకి సవాల్ విసిరామని ఆయన తెలిపారు. కేంద్రం మెడలు వంచడంతో, ప్రధాని మోదీ కూడా జనగణనతో పాటు కులగణన చేపట్టడానికి సిద్ధమయ్యారని ఆయన వివరించారు. ఎస్‌సి వర్గీకరణ కావాల్సిందేనని అన్నామని, 2047 విజన్ డాక్యుమెంట్‌తో ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు. ప్రతి రంగంలోనూ దేశానికి ఆదర్శంగా నిలుస్తామని ఆయన అన్నారు. అందరమూ కలిసి పని చేస్తే భవిష్యత్తు మనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులనుద్దేశించి తెలిపారు.ఇదిలాఉండగా ఇటీవల నియమితులైన పిసిసి కార్యవర్గ సభ్యుల్లో సీనియర్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులైన పలువురికి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క నియామక పత్రాలు అందజేశారు. సీనియర్ నాయకులైన కుమార్ రావు, విఠల్ ఊవు, రఘువీర్ రెడ్డి, అసదుద్దీన్, ఆత్రం సక్కు, అల్లం భాస్కర్ తదితరులు అతిథుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ హయాంలో అప్పుల కుప్పగా మారితే, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు మాత్రం ఎలా సంపన్నులయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, తమ 18 నెలల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.కేవలం తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ.9 వేల కోట్ల నిధులను జమ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రైతుల ఆశీర్వాదం వల్లే తాను చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయ్యానని, వారి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆ తర్వాతే మహిళలు, యువతకు స్థానం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగలా మార్చేందుకే వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. గతంలో వరి వేసుకుంటే ఉరేననే పరిస్థితి ఉండేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పి, 48 గంటల్లోనే డబ్బులు జమ చేశామని వివరించారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వకారణమని, వ్యవసాయం అంటే రైతును రాజును చేయడమేనని ఆయన ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ రాష్ట్రం నెత్తిన రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులు పెట్టి వెళ్లారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలడం కూడా జరిగిపోయిందని విమర్శించారు. "కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వారంతా ఎలా సంపన్నులయ్యారు?" అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 60 వేల ఉద్యోగాలు కల్పించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో 'అమ్మ ఆదర్శ పాఠశాలలు' తీసుకువచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఇందుకోసం అనేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు.మహిళలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించి ఆదుకున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించామని అన్నారు. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అద్దెకు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని, 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళలకే అప్పగించామని వివరించారు. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను కూడా స్వయం సహాయక సంఘాలకే అప్పగించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నందున వాటిని అధిగమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటుచేసుకోనున్నాయని ఆయన పార్టీ నేతలకు వివరించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికే సముచిత స్థానం లభిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. "మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలి. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీల్లోని నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిందే. పనితీరు కనబరిస్తేనే పదవులు దక్కుతాయి. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే పదవులు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ప్రాధాన్యత ఉంటుంది" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు : సీఎం చంద్రబాబు

స్థాయి ఆసుపత్రులు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా భూములు ఇచ్చే రైతులకు మెరుగైన ప్యాకేజీ అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

పేదల సంక్షేమం కోసం పథకాలు..

పేదల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రూ.5,000 పింఛన్, రుణమాఫీ, ఉచిత వైద్య సేవలు, ఉచిత విద్యా సేవలు వంటి పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపింది. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరేలా ఈ పథకాలను రూపొందించినట్లు పేర్కొంది.

అమరావతిలో అభివృద్ధి ప్రాజెక్టులకు వేగం..

జీఏడీ టవర్స్, హెచ్వోడీ టవర్స్ నిర్మాణానికి బిడ్డింగ్ పొందిన కాంట్రాక్టర్లకు పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. సీఆర్డీఏలో 40 టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేశారు. అమరావతిలో లా యూనివర్సిటీకి 55 ఎకరాలను కేటాయించి, 60 సంవత్సరాల పాటు లీజ్‌కు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

ఆర్థిక, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్..

రాష్ట్రంలో ఆరోగ్య, విద్య, ఆర్థిక రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం కొత్తగా 7 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే భవన నిర్మాణ అనుమతుల నిబంధనల్లో సరళీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

విశాఖలో కాగ్నిజెంట్‌కు భూమి కేటాయింపు..

విశాఖపట్నంలో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్‌కు భూమి కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. ఒక ఎకరా భూమిని కేవలం 99 పైసలకే ఇవ్వనున్నారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రోత్సాహక మండలి (%ూఱూదీ%) ప్రతిపాదించిన 28,546 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ సాయికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. క్రీడాకారుల సేవలకు గౌరవం తెలిపే దిశగా ఈ నిర్ణయం ప్రశంసనీయమైంది.

ెల్లూరులో సెబ్ కార్ప్‌కు ఐదు ఎకరాల భూమిని కేటాయించారు. శ్రీకాకుళంలో ఎస్‌ఏపీఎల్ పైపులైన్ ప్రాజెక్టు కోసం స్థలాన్ని కేటాయించారు. గండికోటలో ఓబెరాయ్ రిసార్ట్స్ నిర్మాణానికి 50 ఎకరాల భూమి ఇవ్వనున్నారు. అదానీ గ్రూప్‌కు సంబంధించిన ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మద్దెల చెరువులో 83 మెగావాట్ల హైడ్రో ప్రాజెక్టుకు, కడప కొండాపురంలోని కొప్పోలు పవర్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరయ్యాయి.

చెక్‌డ్యామ్‌లు, నీటి నిర్వహణకు చర్యలు..

పాలార్ నదిపై 17 కొత్త చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ.53.55 కోట్లు మంజూరు చేశారు. ఇప్పటికే ఉన్న నాలుగు చెక్‌డ్యామ్‌ల మరమ్మత్తులకు రూ.10.24 కోట్లు విడుదల చేయనున్నారు.

పోలవరం పై కేబినెట్ స్పష్టత..

పోలవరం–బనకచర్ల పైపులైన్ అంశంపై తెలంగాణ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై కేబినెట్ చర్చించింది. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. అవసరమైతే తెలంగాణ ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపింది.

అంగన్‌వాడీ వ్యవస్థలో ప్రగతికి చర్యలు..

రాష్ట్రంలోని 6,492 మినీ అంగన్‌వాడీలను ప్రధాన కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయనున్నారు. అలాగే 4,657 కొత్త అయాల నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని కూడా నిర్ణయించబడ్డది.ఈ విధంగా, రాష్ట్రంలోని మౌలిక వసతులు, పేదల సంక్షేమం, విద్యా, వైద్య, సాగు, పరిశ్రమలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన విభిన్న రంగాలలో కేబినెట్ అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఏపీ రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం మరోసారి భూసమీకరణ చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఒకే రకమైన నిబంధనలతో ఈ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను ఆయన మీడియాకు వివరించారు.మరావతిలో చేపట్టబోయే భూసమీకరణ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలను సవరించినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ), సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జలవనరుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామన్నారు. అసైన్డ్, దేవాదాయ, లంక భూముల విషయంలో జాయింట్ కలెక్టర్ (జేసీ) ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేయించి, సర్వే సమయంలో సరిహద్దుల వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో పునాదులు వేసి, ఆగిపోయిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడంపై కేబినెట్ దృష్టి సారించిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే టెండర్లు దక్కించుకున్న జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ), హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ బాధ్యతలను ఎన్‌సీసీ, ఎల్ అండ్ టీ, షాపూర్ పల్లోంజీ సంస్థలకు అప్పగించనున్నట్లు తెలిపారు. సీఆర్‌డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసిందన్నారు. రాజధాని అమరావతిలో అన్ని హంగులతో కూడిన ఒక కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం సూత్రప్రాయంగా అంగీకరించింది. అమరావతిలోని ఈ3 రోడ్డును జాతీయ రహదారి 16కు అనుసంధానించేందుకు అవసరమైన రూ.682 కోట్ల విలువైన టెండర్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు పార్థసారథి వివరించారు. రాష్ట్రంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని, పురపాలక శాఖలో 40 బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు పచ్చజెండా ఊపిందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. భవన నిర్మాణ చట్టంలోని నిబంధనలను సరళీకరించి, సులువుగా అనుమతులు లభించేలా కొన్ని సవరణలు చేశారు.టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి క్రీడా కోటా కింద డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. తిరుపతి జిల్లా వడమాలపేటలో 12.07 ఎకరాల భూమిని పర్యాటక శాఖకు బదిలీ చేసేందుకు అనుమతించారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోట వద్ద రిసార్టుల నిర్మాణం కోసం 50 ఎకరాల భూమిని కేటాయించారు. శ్రీశైలం డ్యామ్, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీల భద్రతా పనుల కోసం రూ.350 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపారు. ఇరు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరేలా పోలవరం – బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలని కూడా నిర్ణయించారు.

విజయవాడలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణ నిర్వహణ బాధ్యతలను సాంఘిక సంక్షేమ శాఖ నుంచి ఏపీ సాంస్కృతిక విభాగానికి బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను సాంస్కృతిక విభాగం ద్వారా నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో పెట్టుబడులపై తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా, విశాఖపట్నం మధురవాడలో 22.19 ఎకరాల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థ ఏర్పాటుకు, తద్వారా రూ.1,582 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది.

రాష్ట్రవ్యాప్తంగా 4,687 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మంత్రివర్గం అంగీకరించింది. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేందుకు రూ.273.17 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చారు. రాష్ట్రంలో 20 మిలియన్ టన్నుల పొగాకును ప్రభుత్వమే సేకరించాలని, వచ్చే ఏడాది పొగాకు సాగుకు క్రాప్ హాలిడే ప్రకటించాలని కేబినెట్ నిర్ణయించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

# ఉగ్రవాదుల్లాగా నా పై నిఘా పెట్టారు: ఎంపి ఈటెల

హైదరాబాద్ : దేశ ద్రోహులు, ఉగ్రవాదులు, అసాంఘీక శక్తులపై నిఘా ఉంచినట్టుగా గత ప్రభుత్వం నాపై నిఘా పెట్టి ఫోన్లు ట్యాప్ చేయించిందని సీనియర్ నేత, మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మంగళవారం సిట్ ఎదుట హాజరైయి తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, విచారణ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానన్నారు. ఫోన్ ట్యాప్ అయిన తన ఫోన్ నెంబర్ల జాబితాను సిట్ అధికారులు తెలిపారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసి వ్యక్తిగత స్వేచ్ఛను హరించిందని మండిపడ్డారు. నాడు ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ విధించి ప్రజల స్వేచ్ఛను హరిస్తే, గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌తో వ్యక్తుల స్వేచ్ఛను హరించిందని ధ్వజమెత్తారు.

రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరించే అధికారం ఎవరికీ లేదన్నారు. మా కుటుంబ సభ్యులు, గన్‌మెన్లు, డ్రైవర్లు, రాజకీయ సహచరులు, వ్యక్తిగత సహాయకులతో పాటు తన భార్య జమునకు సంబంధించిన హ్యాచరీస్ ఉద్యోగులు, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేసారని ఈటల ఆరోపించారు. హుజురాబాద్ ఉప ఎన్నికలో తనను ఓడించేందుకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి అడుగడుగునా ఇబ్బందులకు గురిచేసినట్టు వివరించారు. అలాగే గత ఎన్నికలలో గజ్వేల్, హుజూరాబాద్‌లో పోటీ చేసినప్పుడు కూడా ఫోన్ ట్యాప్ చేసారని, తనను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని ఈటెల ధ్వజమెత్తారు. ఐపిఎస్ అధికారి కాకపోయినా ప్రభాకర్ రావును ఉన్నత స్థాయి పదవీలో కూర్చోపెట్టారని విమర్శించారు. అత్యంత ప్రాముఖ్యత కలిగిన నిఘా విభాగాలు ముఖ్యమంత్రి వద్ద ఉంటాయని, అర్హత లేకపోయినా ఉన్నతాధికారిగా విధులు నిర్వహించిన ప్రభాకర్ రావుకు మాజీ సీఎం కెసిఆర్‌కు ఉన్న సంబంధం ఏమిటో బయటపెట్టాలని ఈటల డిమాండ్ చేశారు.

ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాప్ చేశామని, అలాగే ఇందుకు సంబంధించిన సాక్షాధారాలు, ధ్వంసం చేశామని ఈ కేసులో నిందితులు చెపుతున్నా బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. ఎవరి ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారో విచారణ చేసి దోషులను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. భార్య, భర్తలు మాట్లాడుకున్న ఫోన్‌లు వినడం ఎంతటి దుర్మార్గమైన చర్య అని, భవిష్యత్తులో ఇలాంటి పనులు చేయాలంటే భయపడే విధంగా నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు, ఫోన్ ట్యాపింగ్ విచారణ చేపట్టి ఏడాదిన్నర గడుస్తున్నా విచారణ నత్తనడకన నడుస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందాల వల్లనే విచారణ ముందుకు పోకపోవడానికి కారణమని ఈటెల ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకపోతే తాము సిబిఐ విచారణ జరిపించి దోషులకు శిక్ష పడే విధంగా చేస్తామని ఈటల సవాల్ చేసారు.

ఈ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయదని నమ్మకం ఏమిటని రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రేమేందర్ రెడ్డి సిట్‌కు తన వాంగ్మూలం వినిపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తన రెండు ఫోన్లు ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు చెప్పినట్టు ఆయన తెలిపారు. ఫోన్ల ట్యాపింగ్‌తో నిరంతరం పార్టీ కార్యక్రమాలపై నిఘా పెట్టారని అన్నారు. గత ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఫోన్లు ట్యాప్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసారు. సిట్ అధికారులు సుమారు నాలుగు వేల ఫోన్లు ట్యాప్ అయినట్టు చెపుతన్నా, కేవలం 600 మందిని మాత్రమే విచారిస్తామని చెబుతున్నారని, అలా అయితే న్యాయస్థానంలో ఈ కేసులు ఎలా నిలబడతాయని ఆయన ప్రశ్నించారు. ఈ కేసును సిబిఐ విచారణకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

## పవన్ కల్యాణ్ పోటీ చేయడం కాదు.. ప్రచారమే అక్కడ స్టాలిన్ పాలనకు ముగింపు పలుకుతుంది!: తమిళనాడు బీజేపీ

ముగిసిన మురుగన్ భక్తార్గళ్ మానాడుపై డీఎంకే చేసిన విమర్శలను కూడా ప్రసాద్ తిప్పికొట్టారు. ఆ సభలో పవన్ కల్యాణ్ చేసిన ప్రసంగంలోని ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పకుండా, డీఎంకే ఆయనను ఎగతాళి చేస్తూ, బీజేపీని లక్ష్యంగా చేసుకుని దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి ఎత్తుగడలు డీఎంకే, దాని మిత్రపక్షాలలోని భయాందోళనలను బయటపెడుతున్నాయని అన్నారు. పవన్ కల్యాణ్ తెలుగువాడైనా, చెన్నైలోనే పెరిగారని, తమిళంలో అనర్గళంగా మాట్లాడగలరని, మదురై సభలో ఆయన ఆధ్యాత్మిక సందేశం లక్షలాది మురుగన్ భక్తులను ఆకట్టుకుందని ప్రసాద్ చెప్పారు.

డీఎంకే ప్రభుత్వం నిరంతరం హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, ఆలయ నిధుల దుర్వినియోగం, కులం, భాష ఆధారంగా విభజన రాజకీయాలు చేయడం, తరచూ హిందూ మనోభావాలను దెబ్బతీయడం వంటివి చేస్తోందని బీజేపీ ప్రసాద్ విమర్శించారు. ధర్మాదాయ శాఖ ద్వారా డీఎంకే ప్రభుత్వం ఆలయ విరాళాలను దోచుకుంటోందని ఆరోపించిన ప్రసాద్, మదురై సదస్సు అలాంటి చర్యలకు ఆధ్యాత్మిక ప్రతిస్పందన అని అన్నారు. డీఎంకే దుష్ట పాలన అంతం కావాలని ప్రార్థిస్తూ వేలాది మంది భక్తులు కంద షష్ఠి కవచం పఠించడానికి మురుగన్ సమ్మేళనంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.ఒక్కటేనా..? అని అడిగారు. సాగు నీటితో రైతుకు ప్రోత్సాహం ఇచ్చి..ఉచిత కరెంటుతో సాగుకు ఊతమిచ్చి..పంట పెట్టుబడికి రైతుబంధుతో వెన్నుదన్నుగా నిలిచి..మట్టిని నమ్ముకున్న రైతు కుటుంబాలకు రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల రైతుబీమాతో ధీమానిచ్చి%ొా%వందశాతం పంటల కొనుగోళ్లతో వ్యవసాయానికి భరోసానిచ్చిన దార్శనికుడు కెసిఆర్ అని వ్యాఖ్యానించారు.

## ఇక త్రివిధ దళాధిపతికి కీలక అధికారాలు... ఉత్తర్వులు జారీ చేసిన రాజ్ నాథ్ సింగ్

కరోనా విపత్తులోనూ కర్షకుల కష్టాలను గుర్తెరిగి రైతుబంధును ఆపకుండా ఊరూరా పంటల కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులకు అండగా నిలబడి దేశానికి ఆదర్శంగా నిలబడ్డ చరిత్ర కెసిఆర్‌ది అని పేర్కొన్నారు. రైతుభరోసా ఎగ్గొట్టి.. రైతుబీమా పక్కనపెట్టి..రుణమాఫీని తుంగలో తొక్కి.. క్వింటాలుకు రూ.500 బోనస్‌కు సున్నం పెట్టి..కల్లాలలో ధాన్యం కొనకుండా కన్నీళ్లు పెట్టించి..రైతులను పండగ చేసుకోమంటారా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మోసాలకు గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు. జాగో రైతన్నా జాగో..జాగో తెలంగాణ జాగో అంటూ ట్వీట్ చేశారు. ప్రతి సర్వీసు విభాగం విడివిడిగా జారీ చేసే పద్ధతి ఉండేది. తాజా నిర్ణయంతో ఈ పాత విధానానికి తెరపడినట్లయింది. సాయుధ దళాలలో ఆధునికీకరణ, పరివర్తన తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

"ఉమ్మడి సూచనలు, ఉమ్మడి ఆదేశాల ఆమోదం, ప్రకటన, నంబరింగ్" అనే అంశంపై మొట్టమొదటి ఉమ్మడి ఉత్తర్వును మంగళవారం విడుదల చేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కొత్త విధానం ద్వారా కార్యకలాపాల సరళీకరణ, అనవసరమైన అంశాల తొలగింపు, సేవల మధ్య సహకారం పెంపొందించడం వంటివి సాధ్యమవుతాయని ఆ ఉత్తర్వు స్పష్టం చేసింది.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌కు ఈ అధికారాలను కట్టబెట్టడం సాయుధ దళాల ఆధునికీకరణ, పరివర్తన దిశగా ఒక పెద్ద ముందడుగు అని రక్షణ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. "రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్ కార్యదర్శికి మూడు సర్వీసుల కోసం ఉమ్మడి సూచనలు మరియు ఉమ్మడి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇచ్చారు. ఇది సాయుధ దళాల ఆధునికీకరణ, పరివర్తన దిశగా ఒక కీలకమైన పరిణామం" అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ చొరవ మూడు సేవలలో పారదర్శకత, సమన్వయం, పరిపాలనా సామర్థ్యం మెరుగుపడటానికి పునాది వేస్తుందని రక్షణ శాఖ పేర్కొంది. "ఇది దేశానికి సేవ చేయడంలో సాయుధ దళాల లక్ష్య సాధనలో ఏకత్వాన్ని బలోపేతం చేస్తూ, సమైక్యత, ఏకీకరణ యొక్క నూతన శకానికి నాంది పలుకుతుంది" అని వివరించింది.ఆర్మీ, నేవీ, వైమానిక దళాల మధ్య మరింత సమన్వయం, సమష్టి కార్యాచరణ కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన థియేటరైజేషన్ నమూనాను అమలు చేయడంలో భాగంగానే ఈ తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. థియేటరైజేషన్ నమూనా కింద, ఆర్మీ, వైమానిక దళం, నౌకాదళం యొక్క సామర్థ్యాలను ఏకీకృతం చేసి, యుద్ధాలు మరియు కార్యకలాపాల కోసం వారి వనరులను ఉత్తమంగా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళిక ప్రకారం, ప్రతి థియేటర్ కమాండ్‌లో ఆర్మీ, నేవీ, వైమానిక దళానికి చెందిన విభాగాలు ఉంటాయి. అవన్నీ ఒక నిర్దిష్ట భౌగోళిక భూభాగంలోని భద్రతా సవాళ్లను పర్యవేక్షిస్తూ ఒకే సంస్థగా పనిచేస్తాయి. ప్రస్తుతం, ఆర్మీ, నేవీ, వైమానిక దళాలకు వేర్వేరు కమాండ్‌లు ఉన్న సంగతి తెలిసిందే.

## డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక.. దాడులపై ఇజ్రాయెల్ ప్రకటన

**కాల్పుల విరమణ అమల్లో ఉన్నా కొనసాగుతున్న దాడులు**
**తమపై ఇరాన్ మూడుసార్లు క్షిపణులతో దాడి చేసిందన్న ఇజ్రాయెల్**
**ప్రతిగా ఇరాన్ రాడార్ వ్యవస్థలే లక్ష్యంగా దాడులు చేశామన్న నెతన్యాహు ఆఫీస్**
**అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడాక దాడులు తగ్గించామన్న ఇజ్రాయెల్**
**ఇరాన్‌కు అణ్వాయుధాలు ఉండరాదని స్పష్టం చేసిన ట్రంప్**



ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకున్నాయి. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దాడులు, ప్రతిదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తమ దేశంపై ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ప్రతిగా తాము ఇరాన్‌లోని రాడార్ వ్యవస్థలపై దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ధృవీకరించింది. పరిణామాలపై నెతన్యాహు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. "కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఇరాన్ మా దేశంపై మూడు వేర్వేరు ప్రాంతాల్లో క్షిపణులతో దాడులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా మేము అక్కడి (ఇరాన్) రాడార్ వ్యవస్థలపై దాడులు చేశాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ ప్రధానమంత్రి నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం, తదుపరి దాడులకు దూరంగా ఉన్నామని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇజ్రాయెల్‌ను ట్రంప్ హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దాడులకు దూరంగా ఉంటామని ఇజ్రాయెల్ ప్రకటించింది."తమ యుద్ధ లక్ష్యాలన్నింటినీ సాధించినందుకు ఇజ్రాయెల్‌ను ట్రంప్ ప్రశంసించారు. అంతేకాకుండా, కాల్పుల విరమణ ఒప్పందం స్థిరంగా కొనసాగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు" అని నెతన్యాహు కార్యాలయం తెలిపింది. అయితే, తొలుత తాము దాడులు ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ చేస్తున్న ఆరోపణలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది.ఇరాన్‌లో పాలన మార్పును తాము కోరుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఒకవేళ అలాంటిదేదైనా జరిగితే, అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ది హేగ్‌లో జరగనున్న నాటో సదస్సుకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్, ఇరాన్ వద్ద అణు ఆయుధాలు ఉండటానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఈ అంశంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా తనతో మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 25 జూన్ 2025

# సమకాలిన వ్యవసాయం సెమినార్



**నేటి సత్యం.కొండాపూర్. జూన్ 204**ఈరోజు నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం (చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్) డైరెక్టర్ డాక్టర్ సురేష్ బాబు మరియు ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు తెలంగాణ ప్రభుత్వంలోని గౌరవ వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావును కలిసి, పరిశోధనా కేంద్ర ఆధ్వర్యంలో జరిగిన "భారతదేశంలో సమకాలీన వ్యవసాయం, వ్యవసాయ-ఆర్థిక శాస్త్ర సవాళ్లు దృక్పథాలు" అనే సెమినార్ ప్రొసీడింగ్‌లను అందచేశారు.
ఈ సెమినార్‌లో వ్యవసాయ ఆర్థిక రంగంలోని ప్రముఖ విద్యావేత్తలు మరియు వ్యవసాయ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు. వీరిలో
1. ప్రొఫెసర్ డి. నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ
2. కామ్రేడ్ ఎస్. మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్, ఆల్ ఇండియా కిసాన్ సభ
3. డాక్టర్ బి. శరత్ బాబు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం
4. డాక్టర్ కె. పూర్ణ చంద్రరావు, పూర్వ శాస్త్రవేత్త , ఇక్రిసాట్
5. ప్రొఫెసర్ మార్ల సోమ సుందర్, పూర్వ శాస్త్రవేత్త, ఐసిఎఆర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.
భారతదేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో వ్యవసాయ రంగం యొక్క ప్రస్తుత స్థితితో ఈ సెమినార్ ముగింపులో ఒక నివేదిక తయారు చేయబడింది.

ప్రభుత్వాల పరిశీలన కోసం ఈ క్రింది సూచనలు మరియు సిఫార్సులు చేయబడ్డాయి.

1. వివిధ నేలల భూసారం, ప్రాంతాల వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం సమగ్రమైన పంటల సాగు విధానాన్ని ప్రతిబింబించే వ్యవసాయ ప్రణాళికను రూపొందించాలి.
2. దేశంలో సుసంపన్నంగా ఉన్న వృక్ష, పంటల మూల వంగడాలు (జేర్మోప్లాజమ్)ను వినియోగించి, హాని కలిగించని నూతన బయోటెక్నాలజీ నుంచి నూతన పంట వంగడాలను మరింత వేగంగా రూపొందించటానికి నిధుల నిచ్చి ప్రభుత్వ రంగం వ్యవసాయ పరిశోధనలు జరపాలి.
3. విత్తన రంగంలో స్వయం సమృద్ధిని సాదించేటందుకు వెంటనే విత్తన చట్టాన్ని తీసుకురావాలి. అన్ని పంటల విత్తన ఉత్పత్తిని విరివిగా ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల్లో చేపట్టి చిన్న రైతులకు తక్కువ ధరలను అందుబాటులోకి తేవాలి, బీటీ హైబ్రీడు విత్తనాలను విక్రయిస్తున్న విదేశీ విత్తన కంపెనీలను నిషేధించటం లేదా నియంత్రించటం చేయాలి.
4. రిజర్వు బ్యాంకు సూచించిన విధంగా ప్రభుత్వ బ్యాంకుల నిధుల్లో తప్పనిసరిగా 40 శాతం వ్యవసాయ ఋణాలకు కేటాయించాలి. కేటాయించిన ఋణాల్లో విధిగా 70 శాతం చిన్న, కౌలు రైతులకు వితరణ చేసేలా ప్రభుత్వ బ్యాంకులకు కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి.
5. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు బీమా మొత్తం నష్టం వాటిల్లిన మూడు వారాల్లోగా చెల్లించాలి. బీమా సౌకర్యాన్ని ప్రైవేటు కంపెనీల ద్వారా కాకుండా ప్రభుత్వ బీమా కంపెనీల ద్వారా చిన్న, కౌలు రైతులకు ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించే ఏర్పాట్లు చెయ్యాలి. బీమా సౌకర్యాన్ని వాణిజ్య, ఉద్యానవన పంటలకు విస్తరించాలి.
6. స్వదేశీ ఉత్పత్తులకు (ఉల్లి, రబ్బరు,వగైరా) మార్కెట్ ధర పొందడానికి విదేశాలనుండి దిగుమతులను నిషేదించాలి. ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔూ%) తో చర్చించి ఈ అంశాన్ని పరిష్కరించాలి.
7. పోషకాహార భద్రతను కల్పించే ఉద్యానవన, కాయగూరల పంటలకు కూడా గ్యారంటి మద్దతు ధరలు కల్పించి, వీటి సాగు విస్తీర్ణాన్ని 6.3 కోట్ల హెక్టార్ల నుండి 12 కోట్ల హెక్టార్లకు పెంచాలి.
8. నూనె గింజలు, పప్పుదినుసుల వ్యవసాయ పరిశోధనలు వేగవంతం చేసి అధిక దిగుబడి విత్తన సరఫరా, గ్యారంటి మద్దతు ధరలు కల్పించాలి. దిగుమతులను తగ్గించి విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి ఇది సహాయ పడుతుంది.
9. గ్రామాల్లో వివిధ సహకార, కుటీర పరిశ్రమలను, ఆహార శుద్ధి, పుట్టగొడుగులు,కోళ్ళ పెంపకాన్ని విధిగా ప్రోత్సహించి నిధులను కేటాయించి సహకార వ్యవసాయ రంగాన్ని పటిష్టం చెయ్యాలి. గ్రామీణ యువతను, మహిళలను, ప్రోత్సహించేందుకు వారికి అతి తక్కువ వడ్డీపై ప్రభుత్వ బ్యాంకుల నుండి ఋణాలు కల్పించాలి. ఎరువులు, పురుగుల మందుల విక్రయాలను వ్యాపారుల ద్వారా కాక సహకార సంఘాలకు కేటాయించాలి. సహకార సంఘాల ఉత్పత్తులను ప్రభుత్వ చౌక డిపోల ద్వారా విక్రయించే ఏర్పాటు చేయ్యాలి.
10. ఆర్థిక సంక్షోభానికి గురై రైతుల ఆత్మ హత్యలను తగ్గించటానికి సత్వర చర్యలు చేపట్టాలి. మహిళా రైతులకు భూ యాజమాన్య హక్కులు కల్పించాలి.
11. పంటల సాగులో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టడానికి గ్రామాలలో విరివిగా శిక్షణ కేంద్రాలను ఏర్పరచాలి. చిన్న రైతుల కోసం అభ్యుదయ వ్యవసాయ పద్దతులను పరిచయం చేసే దేశి, విదేశీ పర్యటనలను చేపట్టాలి.
12. చిన్న కమతాలకు అనువైన వ్యవసాయ సాంకేతిక యంత్ర వ్యవస్థను ప్రోత్సహించి గ్రామాల్లో "అద్దెకు వినియోగం" పద్దతిలో గ్రామ పంచాయితీల ద్వారా చిన్న, కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి.

మంత్రి శ్రీ నాగేశ్వరరావు గారు పరిశోధనా కేంద్రం చేసిన ప్రయత్నాన్ని సమర్థిస్తూ తప్పనిసరిగా వ్యవసాయ రంగంలో ఉన్న రైతులందరికీ న్యాయం చేయడం, వారి ప్రయోజనాలను పరిరక్షించడానికి అందరూ చేసే ప్రయత్నాలను తమ ప్రభుత్వం స్వాగతిస్తుందన్నారు. తప్పనిసరిగా నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం సమర్పించిన నివేదికను, సూచనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# ఇరాన్ పై అమెరికా దాడులను ఖండిస్తున్నాం

**అమెరికా ఇరాన్ పై దాడికి తెగబడడం గర్హనీయం**

**ప్రపంచ దేశాలను మూ డో ప్రపంచ యుద్ధం వైపు నెట్టివేస్తున్న అమెరికా**

**ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా బాంబు దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- తెలంగాణ వామపక్ష పార్టీలు**




**నేటి సత్యం..హైదరాబాద్. జూన్ 24** అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో తనకు ఉన్న ఆర్థిక బలాన్ని ఆసరా చేసుకుని ప్రపంచ దేశాలను మూడో ప్రపంచ యుద్ధం వైపు నెట్టివేస్తోందని వామపక్ష పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకాలం పరోక్ష పాత్ర పోషిస్తు వివిధ దేశాల మధ్య యుద్దాన్ని సృష్టించిన అమెరికా ఇప్పుడు ప్రత్యేక్షంగా ఇరాన్ దాడికి తెగబడడం గర్హనీయమని వారు పేర్కొన్నారు. ఇరాన్ పై అమెరికా బాంబుల దాడిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నారాయణగూడ వైఎంసిఎ చౌరస్తా వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ ఎ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ , హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జ్హాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి, డి.జి.నరసింహా రావు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఏం. వెంకటేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.గోవర్ధన్, సాధినేని వెంకటేశ్వర రావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హన్మేష్, సూర్యం ,ఎస్ ఎల్ పద్మ, ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గాధగోని రవి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, ఎస్ యు సి ఐ (సి)రాష్ట్ర కార్యదర్శి మురహరి, హైదరాబాద్ కార్యదర్శి తేజ, ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి. సురేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్షతో ప్రపంచ దేశాలను మూడో ప్రపంచ యుద్ధం వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే రష్యా ఉక్రేయిన్ మధ్య యుద్దాన్ని పరోక్షంగా ప్రోత్సహించిన ట్రంప్ ఇటీవల వరకు పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడి చేసేలా చేయగా తాజా ఇరాన్ ఇజ్రాయిల్ యుద్దానికి పుర్పిగొల్పడమే కాకుండా అణు అయుధాల పేరుతో అమెరికా ఇరాన్ శక్తివంతమైన బాంబుల వర్షం కురిపించడం దుర్మార్గమన్నారు. కశ్మీర్ పహల్గామాలో ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో పా పాకిస్తాన్ ఉగ్రవాదులపై శిబిరాలపై భారత్ సైన్యాలు అపరేషన్ సిందూర్ చేపడితే ట్రంప్ భారత్ మద్దతు పలికినట్లే పలికి రెండు రోజుల్లోనే పాకిస్తాన్ వంతపాడడమేకాకుండా ఇరు దేశాల మధ్య కాల్పుల విమరణకు తనవల్లే సాధ్యమైందంటూ ఈ దేశ సౌరభౌమ అధికారాన్ని కించపర్చినా మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం ఒక్క మాట కూడ మాట్లాడేలేదన్నారు. ఇప్పుడెమో మన ప్రధాని ప్రాణ స్నేహితుడైన ట్రంప్ ప్రపంచాన్ని మూడో యుద్ధం వైపు తీసుకువెళ్లున్నా కూడా ఆయన మాత్రం కనీసంనోరు కూడ మెదపకపోవడం దారుమన్నారు. మన దేశం అవలభిస్తున్న అలీన దేశాల విధానానికి పూర్తిగా విస్మరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వంతు పాడడం సరైంది కాదన్నారు. భారత దేశ ప్రధానిగా అమెరికా యుద్ధ కాంక్షకు వ్యతిరేకంగా తక్షణమే మోదీ తన గళాన్ని వినిపించాలని డిమాండ్ చేశారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ అమెరికా ప్రపంచ దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు ప్రత్యేక్షంగా, పరోక్షగా వివిధ దేశాల మధ్య యుద్దాలకు ఆజ్యం పోయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఇరాన్ వద్ద అణు అయుధాలను తయారు చేస్తే అడ్డుకోవడానికి ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ న్యాయస్థానాలు ఉన్నాయని, అడ్డుకుపేరుతో దాడికి పాల్పడే అధికారం ట్రంప్ ఎవరూ ఇచ్చారని ప్రశ్నించారు. ప్రపంచ ఆశాంతికి కారణమవుతున్న అమెరికా యుద్దోన్మాద చర్యలను భారత్ ప్రభుత్వం తక్షణమే ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేషం, మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు పడాల నళిని, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ వలివుల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్వలేకన్తి శ్రీకాంత్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాద దాడి నీ ఖండిద్దాం ప్రపంచ శాంతిని నెలకొల్పుదాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**నేటి సత్యం. కొత్తూరు. జూన్ 24..** ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాద దాడిని తీవ్రంగా ప్రతిఘటిద్దాం ప్రపంచ శాంతిని నెలకొల్పుదాం అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు
సోమవారం నాడు సిపిఐ పార్టీ కొత్తూరు మరియు నందిగామ మండల మహాసభ కొత్తూరు మండల పరిధిలోని జెపి దర్గాలో మామిడి శేఖర్ రెడ్డి గడ్డం జగదీష్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలను దేశించి మాట్లాడారు
అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై కర్ర పెత్తనం చేస్తూ ఖనిజ సంపద ఇంధన సంపదపై పెత్తనం సాధించడానికి అమెరికా చేస్తున్న ఈ దాడిని ప్రపంచ దేశాలు ప్రజాస్వామ్యవాదులు ఈ దాడిని ఖండించాలని ఆయన అన్నారు
ఇజ్రాయిల్ పాలస్తీనా గాజానగరం పై నిర్విరామంగా చేస్తున్న దాడి అమెరికా వత్తాసుతోనే జరుగుతుందని మొత్తం ప్రపంచ వర్తమాన దేశాల పైన జరుగుతున్న ఈ దాడిని ప్రపంచ శాంతి కోరే వారు ఈ దాడులను ఖండించాలని ఆయన హితవు పలికారు
సిపిఐ పార్టీ 19 25 డిసెంబర్ 26న భారతదేశంలో ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు అవుతుందని దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మండల మహాసభలు జరుగుతున్నాయని మహాసభల అనంతరం గ్రామ గ్రామాన శతాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు
రాబోయే కాలంలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ భూములలో మరియు భూదాన భూములలో ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేయించి భూ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు జిల్లా కార్యదర్శి జంగయ్య పిలుపునిచ్చారు
సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద సిపిఐ పార్టీ కార్యకర్తలు ఆందోళన పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు ఈ మహాసభ లో తీసుకున్న కర్తవ్యాలు తీర్మానాలపైన భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు మరింత ఉధృతం చేసి సిపిఐ పార్టీని విస్తరించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారు అన్నారు

**నూతన కమిటీ ఎన్నిక**

కొత్తూరు మండల కార్యదర్శిగా ఎండి షటిల్ సహాయ కార్యదర్శిగా ఎం శేఖర్ రెడ్డి రోజా ఎన్నికయ్యారు వీరితోపాటు 15 మంది కార్యవర్గం కౌన్సిల్ ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నది
నందిగామ మండల కార్యదర్శిగా గడ్డం జంగయ్య సహాయ కార్యదర్శులుగా రాఘవేందర్ గడ్డం జగదీష్ 9 మంది కమిటీ సభ్యులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక అయిందని
సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల రంగయ్య ప్రకటించారు
ఈ మహాసభలో మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల ఇన్ సాబ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మార్బుల్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ మండల కార్యదర్శులు ఎండి షకిల్ గడ్డం జంగయ్య సంజీవ కుమార్ జంగయ్య అజ్మతలి మహమ్మద్ హుస్సేన్ తాహెర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాలు మనుషులను, రైతులు పశువులను సోమరులు గా చేస్తున్నారు...





**కొల్లాపూర్ జూన్ 24 (నేటి సత్యం ప్రతినిధి :యస్.పి. మల్లికార్జున సాగర్)** ఒక పక్క ఉచితాలు అంటు ప్రభుత్వాలు మనుషులను, రైతులను సోమరులుగా చేస్తుంటే యధారాజ తథా ప్రజా అన్నట్లు కొంతమంది రైతులు పశువులను సోమరులుగా చేస్తున్నారు. ప్రభుత్వాలు రైతుల భూములకు రైతుబంధు పేరిట డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేస్తుంటే అట్టి రైతులు తమ భూములలో కష్టించి వ్యవసాయం చేసు కో కుండా ఇతరులకు తమ వ్యవసాయ భూములను కౌలు కిస్తూ కౌలు డబ్బులు తింటున్నారు. దీనికి తోడు రైతులకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తూ ఆ కుటుంబం లోని ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల సన్న బియ్యం ను, అలాగే ఆ కుటుంబం లోని వ్యక్తులకు ఆసరా పింఛన్లు ఇస్తున్నది. దీనివలన రైతులు తమ భూముల కౌలు డబ్బులను రైతుబంధు పథకం పేరుట ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబ్బులు ఉచిత బియ్యము ను తింటూ ఆసరా పింఛన్లతో ఏ పని చేయకుండా సోమరులుగా తయారై బతుకులను వెల్లదీస్తున్నారు. దీనికి తగ్గట్లు యధా రాజ తథా ప్రజ అన్నట్లు ప్రభుత్వం నుండి ఉచిత పథకాల ద్వారా ఆర్థికం గా లబ్ది పొందుతున్న రైతులు ఏ పనులు చేయకుండా ప్రభుత్వము నుండి అందుతున్న ఆర్థిక సాయం తో దర్జా గా బతుకు తుండగా అలాంటి రైతులు, ప్రజలు పెంచుకుంటున్న పశువులను ఆవులను కూడా మేత కొరకు గడ్డి ఇతరత్రా తిను పదార్థాలను పశు వులకు అందజేయకుండా అట్టి పశువులను కొల్లాపూర్ పట్టణం లో ఊరికే గాలికి వదిలి వేయడం వలన సోమరి గా మారిన పశువులు కలికాలం అంటూ కాలేకడుపులతో కొల్లాపూర్ పట్టణ వీధుల్లో పడేవేసిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను, కాగితాలను అట్ట ముక్కలను తింటూ పొట్ట పోషించుకుంటున్నాయి, తప్ప అలా పచ్చని బైళ్ళకు గడ్డి గ్రాసం ను పచ్చని ఆకులను తింటూ కుదర పోషణ చేసుకుందామని అనుకోకుండా దొరికింది ఏదో ఒకటి తిని బతుకుదాం అటూ సోమరులు గా తిరుగుతూ కొల్లాపూర్ పట్టణ ప్రధాన రహదారులపై ఎక్కడపడితే అక్కడ పండు కొని రోడ్లపై వెళ్లే వాహనాలకు అధికారులు ఏర్పాటు చేయని స్పీడ్ బ్రేకర్లుగా మారి వాహనాల రాకపోకలకు అనేక ఇబ్బందులను ఇక్కట్లను ప్రమాదాలను కలుగజేస్తున్నాయి.
ఒకప్పుడు కాగితాలను తినే వాటిని గాడిద లు అనేవారు కానీ ఇప్పుడు గోమాతగా మనుషులు పూజించే పశువులు, ఆవులు కూడా కొల్లాపూర్ పట్టణం లో కాగితాలను అట్ట ముక్కలను తిని ఆరగించుకుంటూ సోమరులుగా బతుకుతున్నాయి. మరి అట్ట ముక్కలను కాగితాలను తినే ఆవులను పశువులను గోమాతలు అందమా..? లేక గాడిదలు అందామా అని నేడు గోమాతల ఆహారపు అలవాట్లను చూసినవారు ప్రశ్నించు కుంటున్నారు.

## స్నేహం విలువ చాటుకున్న బాల్య మిత్రులు...



**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్: జూన్24(ముడికే రమేష్ యాదవ్):**ప్రస్తుత రోజుల్లో చిన్ననాటి మిత్రులంతా ' గెట్ టు గెదర్ ' అంటూ బాల్య మిత్రులు అందరూ కలిసి విందులు, వినోదాలు, డాన్సులు, దావతులు, ఏర్పాటు చేసుకొని ఎంజాయ్ చేసే కాలంలో , దానికి విభిన్నంగా పదవ తరగతి ముగిసి 36 ఏళ్లు దాటినా కూడా చిన్ననాటి మిత్రురాలికి కష్టాలు వచ్చాయి అని తెలుసుకొని తోటి మిత్రులు అంతా కలిసి ఆమెకు చేయూతనిచ్చి అండగా నిలిచారు.
వివరాల్లోకి వెళితేతేదీ 24 జూన్ 2025 మంగళవారం రోజున పెద్దపల్లి జ్లి.సుల్తానాబాద్ మండలం,అయితరాజ్ పల్లె గ్రామానికి చెందిన కొత్తూరి అంజమ్మ గారు ఆర్థిక సమస్యలతో బాధపడుతూ, తన రోజువారి జీవనం భారంగా మారుతున్న సమయంలో ఆమెతో పాటు 1989-90 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న ఆమె బాల్యమిత్రులు తన యొక్క కష్టాలలో తోడై నిలిచి స్నేహం యొక్క విలువను చాటుకున్నారు. స్నేహితులంతా కలిసి తలా కొంత డబ్బు పోగుచేసుకుని మొత్తంగా ₹ 23,000/- రూ అంజమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం గా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో గొల్లే.సాయిలు, కొమ్మిడి. సుధాకర్ రెడ్డి చిగురు.శ్రీనివాస్ రెడ్డి, దొంగల.మల్లారెడ్డి, కూకట్ల.రాజయ్య, గొల్లె.లచ్చయ్య. తదితరులు పాల్గొని ,ఆమెకు నగదు అప్ప చెప్పడం జరిగింది.

## క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నేటి సత్యం.. శేర్లింగంపల్లి. జూన్ 24**విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 25 జూన్ 2025

# వరదముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరిస్తాం పి ఎస్సీ చైర్మన్. ఎమ్మెల్యే.

**నేటి సత్యం. శేరిలింగంపల్లి. జూన్ 24** వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు.. నాలా పనులపై భయందోళనలో ఉన్న స్థానికప్రజలకు జరుగుతున్న పనులను పర్యవేక్షించి సమస్య లేకుండా ప్రజలకు మేలు జరిగేలా నాలా పనులను నిర్మించాలని అధికారులను ఆదేశించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారనగర్ సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు నుండి బి హెచ్ ఈ ఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు నాల విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, ఆర్.సీ.సీ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం మరియు నాల విస్తరణ నిర్మాణం పనులను గౌరవ ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ గారు, %వాచీణా% విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన గౌరవ శేరిలింగంపల్లి రాగం నాగేందర్ యాదవ్ గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలా విస్తరణ పనులకు స్థానికవాసులు సహకరించాలని, ఒకప్పుడు వరదలు వస్తే కంటిమీద కునుక్కు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళనతో ఇబ్బందులకు గురయ్యేవారని కానీ నేడు సమస్య లేకుండా మళ్లీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించిందని ప్రజా అవసరాల దృశ్య ప్రథమ ప్రాధాన్యతలో విస్తరణ పనులు చేపట్టాలని నాలాల విస్తరణ పనులలో వేగం పెంచాలని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకులు, తదితర అసోసియేషన్ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ అంశంపై అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశం..

**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్ :జూన్ 24 (మూడికే రమేష్ యాదవ్) :** కరీంనగర్ జిల్లా, గన్నేరువరం మండలంలోని బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను ఆహ్వానించి పార్టీలకు అతీతంగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ మాట్లాడుతూ చొక్కారావుపల్లి నుండి కాజీపూర్ బ్రిడ్జ్ నిర్మాణం చేస్తే గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలోని గ్రామాల ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అలా నిర్మించే బ్రిడ్జి వద్దని ఖండించారు. మైసమ్మ గుట్ట నుండి బ్రిడ్జి వేస్తే గన్నేరువరం గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభం అవుతుందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం అనేది ఎవరి సొంత ప్రయోజనాలకో, స్వార్థానికో నిర్మించకూడదని అన్ని గ్రామాలకు ఉపయోగపడే విధంగా నిర్మించాలని తెలిపారు. అనంతరం గన్నేరువరం గ్రామ మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం అంశంలో ఎవరికి ఇష్టానుసారంగా వారు నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎవరికి వారే నేను బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుని అంటూ చెప్పుకొని ఇష్టానుసారంగా మాట్లాడడం తగదని అన్ని గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభం అయ్యేవిధంగా మండల ప్రజలంతా నిర్ణయం తీసుకొని ఏక నిర్ణయానికి రావాలని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ దృశ్య మైసమ్మ గుట్ట నుంచి ఎక్కువ నిధులు అవసరమవుతాయి కాబట్టి ఆ విషయాన్ని మండల ప్రజలు దృష్టిలో పెట్టుకొని చొక్కారావు పల్లి నుండి కాకుండా ఇటు మైసమ్మ గుట్ట నుండి కాకుండా యాస్వాడ నుంచి అయితే అన్ని గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభంగానే ఉంటుందని అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు విద్య నిర్మాణానికి తన వంతు



కృషిగా ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న మాట్లాడుతూ గతంలో మానేరు డ్యాం నిర్మాణం కాకముందు యాస్వాడ గ్రామం నుంచి కరీంనగర్ వెళ్లే వాళ్ళమని లేదా మైలారం గ్రామం నుంచి 10,12 కిలోమీటర్లు కరీంనగర్ చేరుకునే వాళ్ళమని డ్యామ్నిర్మానం తర్వాత 40 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని దీన్ని దృష్టి పెట్టుకొని చో క్క రావు పల్లి గ్రామం నుంచి అయితే దూరం అలాగే ఉంటుందని అది ఏ మాత్రం ప్రజలకు ఉపయోగపడదని గన్నేరువరం మండల కేంద్రంలో గాని లేదా మైసమ్మ గుట్ట నుంచి గాని బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే, ఎంపీ లకు విన్నవించారు. మాజీ జెడ్పిటిసి మాడుగుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తన వంతుగా బ్రిడ్జి నిర్మాణానికి తమ పార్టీ ఎల్లప్పుడూ పూర్తి మద్దతుగానే ఉంటుందని గత మూడు తరాలవారు బ్రిడ్జి లేకపోవడంతో కరీంనగర్ చేరుకోవడానికి నాన్న ఇబ్బందులు పడ్డారని బ్రిడ్జి నిర్మాణానికై ప్రతి గ్రామం నుండి 2014 సంవత్సరంలో తీర్మానాన్ని సేకరించి అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. కనీసం రాబోయే తరాలైన బాగుపడడానికి ఈ బ్రిడ్జి ఎంతగానో అవసరమని ప్రజలు కోరుకున్న విధంగానే బ్రిడ్జి నిర్మాణంను ఎమ్మెల్యే, ఎంపీలు నెరవేర్చాలని అలా కాకుండా ప్రజలకు ఇష్టం లేని చోట ఉపయోగం లేని చోట బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఏమి ప్రయోజనం ఉండదని తెలిపారు.భామండ్ల రవీందర్ మాట్లాడుతూ చొక్కారావు పల్లి గ్రామం నుండి బ్రిడ్జి నిర్మాణం చేస్తే గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామాలకు ఇబ్బందికరంగా ఉంటుందని మైసమ్మ గుట్ట నుండి మాత్రమే బ్రిడ్జి నిర్మాణం చేయాలని లేదంటే రాస్తారోకోలు ధర్నాలు తప్పవని హెచ్చరించారు. విలాసాగరం రామచంద్రం గన్నేరువరం మండలానికి బ్రిడ్జి అనేది చాలా అవసరం అని దానికోసం ఎన్నోసార్లు వంటవార్పులు నిరసనలు జరిపామని దాని ఫలితంగానే ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని ఎంపీ బండి సంజయ్ విద్య నిర్మాణానికి కృషి చేస్తారని ప్రజలు కోరుకున్న విధంగానే బ్రిడ్జ్ నిర్మాణం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాడుగుల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచి గంప వెంకన్న, మాజీ సర్పంచ్ లక్ష్మి లక్ష్మణ్ మాజీ సర్పంచి, రామచంద్రరావు, మాజీ సర్పంచి జక్కన్న పెల్లి సత్తయ్య రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు,బుర్ర శ్రీనివాస్ గౌడ్ బిజెపి నాయకులు విలసాగరం రామచంద్రం,బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, భామండ్ల రవీందర్ బ్రిడ్జి జేఏసీ నాయకులు సుద్దాల లక్ష్మణ్,చింటూ, లక్ష్మణ్,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాల దాడులను నిలిపివేయాలి..

కొల్లాపూర్ జూన్ 24 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్) ఇరాను ఉపరితలంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిలిపివేయాలని అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని యుద్ధాలను నివారించాలని సిపిఎం కొల్లాపూర్ మండల కార్యదర్శి బి. శివ వర్మ, సిపిఐ టౌన్ కార్యదర్శి యూసుఫ్ అన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ జరుపుతున్న భీకర దాడులను నిరసిస్తూ సిపిఎం సిపిఐ పార్టీ నాయకులు మంగళవారం సాయంకాలం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో ధర్నా చేస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదం నశించాలని, పక్షమాసియా లో మారణ హోమానికి పాల్పడుతున్న అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ ఉపరితలం పై దాడులను వెంటనే ఆపేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీల నాయకులు బి. శివ వర్మ ,సిపిఐ టౌన్ కార్యదర్శి యూసుఫ్ లు డిమాండ్ చేశారు. పశ్చిమాసియా దేశాలలో యుద్ధాలకు కారణమవుతున్న అమెరికా తన ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని ప్రపంచ దేశాలలో తానే అగ్రగామిగా ఉండాలని అహంకారపూరిత ధోరణితో చిన్న దేశాలపై పెత్తనం చలాయించుకోవడానికి అమెరికా తాపత్రయపడటం ఇరాన్ యొక్క



అన్యాయుధాలను తన గుప్పెట్లో ఉంచుకోవాలని అమెరికా యొక్క కుటిలత్వాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని వారు అన్నారు.

అమెరికా యొక్క అండదండలతో ఇజ్రాయిల్ రెచ్చిపోయి ఇటు ఇరాన్ పై దాడులు చేస్తూ భయానకర వాతావరణం కల్పిస్తున్నారన్నారు. అదే విధం గా మరొకవైపు రష్యా ఉక్రెయిన్ యుద్ధాల కొనసాగుతుండగా మరొకవైపు ఇజ్రాయిల్ మానవత్వం లేకుండా పాలిస్తీనాలో ఇరాన్ లో పాఠశాలల పైన ఆసుపత్రుల పైన మహిళలు పిల్లలు వృద్ధులు తేడా లేకుండా ఆసుపత్రులపై దాడులు చేస్తుందని దీని ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత ఐక్యరాజ్యసమితి ది అని వెంటనే ఐక్యరాజ్య సమితి కల్పించుకో(వాల)ని యుద్ధాన్ని నిలువరించాలని వారు అన్నారు.


ఈ యుద్ధాల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించి వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందని దీని మూలం గా ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని అనేక రకాల సమస్యలు వస్తాయని అనీ వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పచ్చిమాసియా దేశాలు, యుద్ధాల వల్ల మండిపోతుంటే అమెరికా అధ్యక్షుడు మాత్రం రెచ్చిపోయే ప్రకటనలు చేస్తున్నారని వారు అన్నారు . భారతదేశం యొక్క అస్తిత్వాన్ని ట్రంపుకు తాకట్టు పెట్టినట్టు ఉందని వారు అన్నారు. మరొకవైపు అక్రమ వరసదారుల పేరుతో ఇండియా పౌరులు అమెరికాలో నివసిస్తుంటే వారిని అక్రమం గా అరెస్టు చేసి చేతులు వెనక్కి కట్టి ఇండియాకు పంపిస్తుంటే నరేంద్ర మోడీ మాత్రం ఆ విషయమై ఒక్కసారి కూడా మాట్లాడకపోవడం విడ్డూరం గా ఉందని వారు అన్నారు. అమెరికా వైఖరి పట్ల ఇండియా నిక్కచ్చిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.తారా సింగ్, సిపిఐ సిపిఎం నాయకులు శివ, రాము, శివ, సత్యనారాయణ, పరశురాముడు, బాలరాజు, కురుమయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం



తుర్కయంజాల్ : జూన్ 24 (నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న) తుర్కయంజాల్ మున్సిపాలిటీ. 21. వార్డులో. శ్రీ సూర్య సాయి నగర్ కాలనీ, లక్ష్మీ గార్డెన్ లో కాలనీలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహాయ సహకారంతో,రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి. సహకారం తో సి సి రోడ్ల పనులను తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.( మాజీ సర్పంచ్). కౌన్సిలర్.కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు శ్రవణ్ కుమార్ రెడ్డి. %ణ% వెంకటేశం. ,లలిత మాధవి శ్రీధర్ రెడ్డి.శ్రీహరి. సంజీవరెడ్డి, విప్లవ్, భాస్కరరావు, రాజు వర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, జంగారెడ్డి, రాంరెడ్డి.నరేందర్ రెడ్డి. జగత్ రెడ్డి, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదల పై హర్షం వ్యక్తం చేసిన రైతులు... నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం....



గన్నేరువరం, నేటి సత్యం న్యూస్ :జూన్ 24 (మూడికే రమేష్ యాదవ్) రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదల చేసి తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం హర్షినియమని మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం టిపిసిసి పిలుపు మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు విజయోత్సవాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్మోహన్ రావు,నాయకులు చిట్కూరి అనంతరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి ,దేశరాజ్ అనిల్, దుడ్డు మల్లేశం, బద్దం సంపత్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్ ,న్యాత జీవన్, నక్క దామోదర్ ,సతీష్ రెడ్డి, సంగు వేణు, మల్లికార్జున్, బూర వెంకటేశ్వర్,రాపోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యాసరచన పోటీలు..



**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్ :జూన్ 24 (మూడికే రమేష్ యాదవ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల యందు నిర్వహించిన డ్రగ్స్ పోటీలకు తొమ్మిదవ, పదోవ తరగతి విద్యార్థులకు మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి కి సంబంధించినా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే డ్రగ్స్ కు సంబంధించిన పోస్టర్ను విద్యార్థులు తయారు చేయడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ప్రథమ స్థానంలో ఏ మానస, ద్వితీయ స్థానంలో పి వైశాలి, తృతీయ స్థానంలో బి అక్షిత లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కే రామయ్య, ఏ ఎస్ ఐ పి లక్ష్మీనారాయణ మరియు ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్తి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి:మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రునాయక్



**రంగారెడ్డి:జూన్ 24నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న** కొత్తూరు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి.జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రునాయక్ మాట్లాడుతూ.. కొత్తూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు పొద్దున ఐదు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పనిచేసే ఆ తర్వాత గంట సమయం రెస్టు తరువాత ఐదున్నర గంటల వరకు పనిచేయిస్తున్నారు కార్మికులకు ఇచ్చే కిట్లు కూడా ఇవ్వడం లేదు సబ్బులు షాంపులు నూనెలు, బట్టలు, సాక్సులు కుట్టుకూలు ఇవ్వడం లేదు కావున తక్షణమే మున్సిపాలిటీ అధికారులు ఇట్టి విషయాన్ని పరిగణంలో తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్మికులకు కనీస వేతనం 25.500 రూపాయలు ఇన్సూరెన్స్ కార్డులు వారంతర సెలవులు ఇవ్వాలి ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి 25 లక్షల రూపాయలు ఎక్స్రేసా ఇవ్వాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంజీవ. కే నరసింహ జి రామకృష్ణ బి చంద్రయ్య టి ప్రభాకర్ ఈ రోజా వి అంజమ్మ కే అంజమ్మ టీ మంజుల ఏ రాములు తదితర కార్మికులు పాల్గొన్నారు

## చేపలు పట్టాలంటే యాబై శాతం వాటా ఇవ్వాలంటూ డిమాండ్ నీలాద్రి నగర్ ఫేస్ టు ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి పై మత్స్యకార సంఘం ఆరోపణలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 24 (నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ దిలావర్ ఖాన్ చెరువులో చేపలు పట్టేందుకు తమకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు ఉన్న అందులో 50 శాతం వాటా తమకు ఇవ్వాలంటూ నీలాద్రి నగర్ ఫేస్ టుకాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారని ఇంజాపూర్ మత్స్యకార సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజాపూర్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ముదిరాజులు దిల్వర్ ఖాన్ చెరువులో గత కొన్ని సంవత్సరాల నుండి చేపలు పట్టడం జరుగుతుందని మత్స్యకార సంఘం లో 28 మంది సభ్యులు ఉండగా ఎవరో ఒక సభ్యుడు వేలంపాటలో చెరువును కైవసం చేసుకుని చేపలు పట్టే హక్కును పొందుతారన్నారు.ఈ క్రమంలో చెరువుకు ఆనుకొని ఉన్న నీలాద్రి నగర్ పేస్ టు కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి మత్స్యకారులకు ఫోన్ చేసి చేపలు పట్టడానికితమ కాలనీ నుండి వెళ్తున్నారు కాబట్టి కాలనీ డెవలప్మెంట్ కోసం చెరువులో 50% వాటా తమకు ఇవ్వాలంటూ డిమాండ్ చేయగా తాము కాలనీ ఏర్పడక ముందు నుండే ఈ మార్గంలో చెరువు వద్దకు రాకపోకలు కొనసాగిస్తున్నామని వారు తిరస్కరించారు.మరుసటి రోజు చేపలు పట్టడానికి వెళ్ళిన మత్స్యకారులను వెంకట్ రెడ్డి చేపలు పట్టకుండా అడ్డుకున్నారన్నారు.దీంతో మత్స్యకారులు స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు చెరువులో చేపలుపట్టే వారిని అడ్డుకోవడం సరికాదనిఏదైనా ఉంటే పోలీస్ స్టేషన్కు వచ్చి మాట్లాడాలని వెంకట్ రెడ్డికి పోలీసులు చెప్పినట్లు మత్స్యకార సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం గౌరవ అధ్యక్షులు వై. రాందాస్,అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్ ముదిరాజ్,టి శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎన్. రాజ్ కుమార్,వై గిరి,యాదగిరి, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 25 జూన్ 2025

# ఉద్యమంలా..ఉద్యోగం!



ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది.

ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది. తెలంగాణలో ఆ మహాదాన మహోద్యమ సారథి, 'జీవన్‌దాన్' ఇన్‌చార్జి.. ప్రొఫెసర్ జి.స్వర్ణలత. ఆమె నేతృత్వంలో ఆ ప్రాజెక్ట్ దేశానికే పాఠాలు నేర్పుతున్నది. ఎందుకంటే, గత ఏడాది దేశవ్యాప్తంగా ఇరవైనాలుగు శాతం అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు మన దగ్గరే జరిగాయి. 'ఈ మార్పు ఏ ఒక్కరితోనో సాధ్యం కాలేదు, సమష్టి కృషి ఫలితం' అంటున్నారు స్వర్ణలత..

జీవన్‌దాన్ బాధ్యతలు స్వీకరించే సమయానికి నా వయసు ముప్పై. నెఫ్రాలజీ డిపార్ట్ మెంట్‌లో పదేండ్ల నుంచీ పనిచేస్తున్నా. నిమ్స్‌లో నా కంటే సీనియర్లు చాలామందే ఉన్నా.. నన్నే ఎందుకు ఎంపిక చేశారో అర్థం కాలేదు. కానీ ఆనందంగా అనిపించింది. నేను చిన్నప్పటి నుంచీ చాలా చురుకు. నాన్న మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసేవారు. మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారు. ఆయనకు రెండేండ్లకు ఒకసారి బదిలీ అయ్యేది. అలా తరచూ స్కూల్ మారేదాన్ని. ఎక్కడున్నా తెల్లవారుజామునే నిద్రలేచేవాళ్లం. కంటోన్మెంట్ ఏరియాలో వాకింగ్ వెళ్లేవాళ్లం.

ట్రైనీ సైనికులతో కలిసి వ్యాయామం చేసేవాళ్లం. అందులోనూ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతోపాటు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా జరిగేవి. నాకు గణితం అంటే ఇష్టం. కానీ, ఇంట్లో ఒకరు డాక్టర్ కావాలని నాన్న కోరిక. ఆయన మాట కాదనలేక.. నా ఇష్టాన్ని వదులుకోలేక మధ్యేమార్గంగా ఎంబైపీసీ తీసుకున్నాను. తిరుపతి కేంద్రీయ విద్యాలయలో ఆడుతూ పాడుతూ చదివాను. అయినా, ఎంసెట్‌లో 213వ ర్యాంక్ సాధించాను. మెడిసిన్ తర్వాత నిమ్స్‌లో ఉద్యోగం వచ్చింది. శ్రీనగర్ నుంచి వైజాగ్ వరకు సాగిన నా ప్రయాణం చివరికి హైదరాబాద్‌లో స్థిరపడింది.

**రిస్క్ మేనేజ్‌మెంట్**

అవయవదానం సాధారణ చికిత్సలకు భిన్నమైంది. రిస్క్‌తో కూడిన వ్యవహారం. చిన్నా చితకా సర్జరీల్లా నిమిషాల్లో ముగిసిపోదు. గంటలపాటు నిర్విరామంగా పని చేయాలి. బ్రెయిన్ డెత్ కేసులు అర్ధరాత్రే ఎక్కువగా వస్తుంటాయి. ఆ సమయంలో ఉన్నచోటి నుంచే పని నడిపించాలి. అవయవదాన ప్రతిజ్ఞ చేసిన వాళ్లు బ్రెయిన్ డెత్ వల్ల చనిపోతే.. వారి అవయవాలను అవసరమైన వారికి మార్చడం మాత్రమే అవయవదానమని చాలామంది అనుకుంటారు. ఇది నిజమే. కాకపోతే, ఇందులో ఎంతోమంది భాగస్వామ్యం ఉంటుంది. పోలీసు కేసులు, ఫోరెన్సిక్ వ్యవహారాలు పర్యవేక్షించడం, బంధువులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవయవాలు అవసరమైన రోగులను గుర్తించడం, వాళ్లను రప్పించడం, ఎవరికి సరిపోతుందో నిర్ధారించడం.. అన్నీ కొద్ది గంటల్లోనే జరిగిపోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇది యుద్ధం లాంటిదే. అందుకేనేమో, మిలటరీ క్రమశిక్షణ మధ్య పెరిగిన నాకు బాధ్యతలు అప్పగించారు.

**ప్రతిక్షణం అమూల్యమే**

అవయవదానం కోసం హాస్పిటల్స్‌ను ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఏదైనా దవాఖానలో బ్రెయిన్‌డెత్ జరిగినప్పుడు ఆ సమాచారం మాకు అందిస్తే.. వెంటనే డాక్టర్లు, హాస్పిటల్ నిర్వాహకులు, పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, పేషెంట్ బంధువులతో సంప్రదింపులు మొదలుపెడతాం. అవయవదానం కోసం పేర్లు నమోదు చేసుకున్న వాళ్లలో వెయిటింగ్ లిస్ట్ ఆధారంగా పేషెంట్లకు సమాచారం పంపిస్తాం. బ్రెయిన్ డెత్‌ను నిపుణులు మాత్రమే నిర్ధారించాలి. ఈ పనులన్నీ మేం స్వయంగా పర్యవేక్షిస్తాం. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తాం. అవగాహనారాహిత్యం, అపోహలు.. కారణం ఏమైనా కావచ్చు. చాలామంది ఓ పట్టాన ఆమోదించరు. మేం ఓపిగ్గా ఒప్పిస్తాం. ఆ నిర్ణయం వల్ల ఎంత ఉపకారం జరుగుతుందో వివరిస్తాం. కుటుంబ సభ్యుల ఆమోదంతో సగం పని పూర్తయినట్టే. ఇప్పుడు, కీలక భాగాలను అవయవ మార్పిడి చేసే దవాఖానకు తరలించాల్సి ఉంటుంది. గంటల వ్యవధిలో ఆపరేషన్ పూర్తిచేయాలి. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రించి సకాలంలో, సజావుగా అవయవాలను తరలిస్తాం. అదే సమయంలో పేషెంట్లను సిద్ధం చేస్తాం. ఎవరికీ అన్యాయం జరగకుండా.. వెయిటింగ్ లిస్టులో ఉన్న మొదటి ముగ్గురినీ పిలిపిస్తాం. ఆ అవయవం ఎవరికి సరిపోతుందన్నది డాక్టర్లు నిర్ధారిస్తారు. చనిపోయిన వ్యక్తి రక్తం, అవయవ స్వీకర్త రక్తం కలుస్తాయోలేదో పరీక్షిస్తారు. ఇద్దరి వయసులూ కొంత దగ్గరగా ఉంటే మరీ మంచిది. అవయవాల పరిమాణం కూడా సమంగానే ఉండాలి. అన్నీ తనిఖీ చేసుకున్న తర్వాత, ఆరు గంటల్లో ఆపరేషన్ పూర్తి చేయాలి. అందుకే నేను దీన్ని ఉద్యోగమని అనుకోను. ఉద్యమంలా భావిస్తాను.

**తెలంగాణ బెస్ట్**

అవయవదాన ఉద్యమంలో తెలంగాణ మొదటి నుంచీ రోల్ మోడల్‌గా నిలుస్తున్నది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఓ పోర్టల్ నిర్వహిస్తున్నాం. పక్షపాతం లేకుండాసేవలు అందించేందుకు తెలంగాణ వైద్య-ఆరోగ్యశాఖ ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించింది. ఈ సాంకేతికత బ్లడ్ గ్రూప్, అవయవ పరిమాణం, వయసు.. మొదలైనవి లెక్కగట్టి స్వీకర్తను ఎంపిక చేస్తుంది.

అంతర్జాతీయంగా చూస్తే.. అవయవ దానంలో అమెరికా, యూరప్ ఆదర్శంగా నిలుస్తున్నాయి. అమెరికా చట్టాల ప్రకారం.. జీవన్మృతదేహంపై ప్రభుత్వానికే అధికారం ఉంటుంది. అవయవదానానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదు. యూరప్ దేశాల్లో కూడా ఇదే విధానం ఉంది. కాకపోతే, ఆ వ్యక్తి బతికున్నప్పుడు 'నా అవయవాలు ఎవరికీ ఇవ్వవద్దు' అని ప్రమాణపత్రం సమర్పించి ఉంటే మాత్రం మినహాయింపు ఇస్తారు. మన దేశంలో దీనికి విరుద్ధంగా.. బతికి ఉన్నపుడు అవయవదానం చేస్తామని ప్రమాణ పత్రం ఇచ్చిన వాళ్ల అవయవాలను మాత్రమే స్వీకరించాలి. అది కూడా కుటుంబం ఒప్పుకొంటేనే. ఇన్ని అడ్డంకులు దాటడం కత్తి మీద సామే. మన దగ్గర రెండు లక్షల మంది అవయవదాన ప్రమాణ పత్రాలు ఇచ్చారు. అవయవాల కోసం దరఖాస్తు చేసుకున్న రోగులు మూడువేల మంది వరకూ ఉన్నారు. అవయవ మార్పిడిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉండటం గర్వకారణం.

# చెప్పండి.. నోరు విప్పండి!

సెక్స్.. మనదేశంలో అచ్చమైన బూతుపదం. పిల్లల ముందు పలకడానికి కూడా ఇష్టపడం. కానీ, పోర్నోగ్రఫీ చూసేవాళ్ల సంఖ్య మాత్రం ఇక్కడే ఎక్కువ. అత్యాచారాలు, పసిపిల్లల మీద పాశవిక దాడులూ అధికమే. కారణం? లైంగిక విద్య లేకపోవడమే అంటారు సెక్స్ ఎడ్యుకేటర్ అంజూ కిష్. పిల్లలకు చెప్పాల్సిన వయసులో, చెప్పాల్సిన విషయాలు చెప్పకపోవడం అనేక విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 'అన్‌టబూ' అనే సంస్థను ఏర్పాటుచేసి, బాల్యానికి అవగాహన కల్పిస్తున్నారు.తోటి పిల్లలతో ఆడుకుంటూ ఏదో అనకూడని మాట అన్నాడనే కోపంతో మంజుల తన కొడుకును ఎడాపెడా వాయించేసింది. కొద్ది సేపటి తర్వాత 'పాపం చిన్న పిల్లాడు. వాడికేం తెలుసు. నేనే తొందరపడి కొట్టేశాను' అంటూ బాధపడిపోయింది.కావ్యకు పదేండ్ల కూతురు ఉంది. స్కూల్లో చాలా చురుకు. కాకపోతే ఈ మధ్య బడికి వెళ్లాలంటేనే భయపడిపోతున్నది. ఏమైందని ఆరా తీస్తే.. టీచర్ కొట్టిందని చెప్పింది. స్కూల్‌కు వెళ్లి ఎందుకు కొట్టారని నిలదీస్తే.. పిల్లలను నిక్‌నేమ్‌లతో పిలుస్తున్నదని టీచర్ ఫిర్యాదు చేసింది. అందులో తప్పేముందని కావ్య ప్రశ్నించింది. కానీ, అవన్నీ అసభ్యమైన పదాలే! కావ్య మైండ్ బ్లాంక్ అయిపోయింది. '..పై రెండు సందర్భాల్లోనూ తప్పు పిల్లలది కాదు. వారికి సరైన అవగాహన కల్పించని తల్లిదండ్రులు, టీచర్లదే' అంటారు అంజు కిష్. బూతులు మాట్లాడకూడదు అని పిల్లలకు బుద్ధులు చెప్తారు. కానీ, వాటిని బూతు పదాలని ఎందుకంటారు? దేని అర్థం ఏమిటి? అని మాత్రం విడమరచి చెప్పరు. అంతేకాదు.. చిన్నపిల్లల జననాంగాలకు నిక్‌నేమ్‌లు, పెట్ నేమ్‌లు పెట్టి పిలవడం, పిల్లలకు కూడా అలాగే అలవాటు చేయడం వల్ల.. అదే అసలు పేరేమో అనుకొని.. ఎక్కడ పడితే అక్కడ మాట్లాడేస్తుంటారు. ఇది సరికాదు. చిన్న వయసు నుంచే సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఇవన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. సరైన పదజాలాన్ని పరిచయం చేయాలి. అంజు చెప్పేదీ ఇదే.



**మనం కాక ఇంకెవరు?**

'టీవీలో ఏదైనా ప్రోగ్రామ్ చూసేటప్పుడు అశ్లీల సన్నివేశాలు, డైలాగులు వస్తే.. పిల్లలు చూడొద్దనే ఉద్దేశంతో వెంటనే ఛానల్ మార్చేస్తుంటారు. చూస్తే చెడిపోతారని భయం. నిజానికి, కట్టడి చేయాలనుకున్న ప్రతిసారీ వాళ్లకు మరింత ఆసక్తి పెరుగుతుంది. మనం ఒక మార్గం మూసేస్తే, వాళ్లు ఇంకో మార్గంలో ప్రయత్నిస్తారు. అది సహజ కుతూహలం. పిల్లల్లో పదకొండు, పన్నెండు సంవత్సరాల వయసు నుంచే సెక్స్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగిపోతుంది.

తల్లిదండ్రులు, టీచర్లు సరైన పద్ధతిలో లైంగిక విజ్ఞానాన్ని అందించలేకపోవడం వల్ల ఇంటర్నెట్ మీద ఆధారపడుతున్నారు. అక్కడ చూసినదాన్ని, స్వయంగా అనుభవించే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్లే యుక్తవయసు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్నాయి. సింగపూర్, ఐర్లాండ్, నైజీరియా తదితర దేశాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ చట్టబద్ధం. పిల్లలకు ఏ వయసులో ఏం చెప్పాలనే కచ్చితమైన విద్యా ప్రణాళిక ఉంటుంది. అందుకే అక్కడ అత్యాచారాలు, లైంగిక దాడుల కేసులు తక్కువగా నమోదవుతాయి. మన పిల్లలకు మనమే చెప్పకపోతే ఇంకెవరు చెప్తారు?' అని ప్రశ్నిస్తున్నారు అంజు కిష్.

**ఎవరీమె?**

అంజు కిష్ న్యాయశాస్త్రం, మాస్ కమ్యూనికేషన్‌లో పట్టా అందుకున్నారు. నాగ్‌పూర్‌లో జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఓ సంస్థలో కాపీ రైటర్‌గా పనిచేశారు. చైల్డ్ ఫ్రెండ్లీ బుక్స్ రాశారు. లైంగికతపై పుస్తకాలు అందుబాటులోకి తెచ్చారు. సెక్స్ ఎడ్యుకేటర్‌గా సర్టిఫికెట్ పొందిన తర్వాత, సొంతంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 'పిల్లలను పెంచడం అంటే వాళ్లు అడిగిందంతా ఇవ్వడం కాదు. పెద్ద స్కూల్‌లో చదివించడం అసలే కాదు. కొన్ని విలువలు నేర్పాలి. లైంగిక విద్యలాంటి విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. సాంకేతికత దూసుకుపోతున్న ఈ రోజుల్లో కూడా లైంగిక విద్య గురించి మాట్లాడేందుకు వెనుకా ముందూ ఆలోచిస్తున్నారు. మాట్లాడితేనే కదా.. వాళ్లకు విషయం తెలిసేది, మార్పు మొదలయ్యేది. రహస్యంగా ఉంచాలనుకునే విషయాలను తెలుసుకునేందుకే పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. అందుకే.. మనమే చొరవ తీసుకొని విడమరిచి చెప్పాలి..' అంటున్నప్పుడు అంజు గొంతులో బాధ్యతతో కూడిన ధర్మాగ్రహం.. మార్పు మన నుంచే మొదలుకావాలనే బలమైన సంకల్పం.



# చదువుల తల్లి.. కలైసెల్వి

కీలక పరిశోధన సంస్థల అత్యున్నత విభాగం.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్ నల్లతంబి కలైసెల్వి వ్యక్తిత్వం నిరుపమానం. ఆమె ప్రతిభ కలిగిన ఎలక్ట్రో కెమికల్ సైంటిస్ట్ కూడా. లిథియం-అయాన్ బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే మార్గాన్ని కనిపెట్టి పారిశ్రామిక రంగానికి కొత్త ఉత్సాహం ఇచ్చారు. స్వరాష్ట్రం తమిళనాడులో చవకైన టాయిలెట్ల నిర్మాణానికి ఓ నమూనా అందించారు. కలైసెల్వి ప్రాథమిక విద్యాభ్యాసమంతా తమిళ మాధ్యమంలోనే సాగింది. మాతృభాషలో చదువుకోవడం వల్లే తనలో జిజ్ఞాస పెరిగిందని అంటారు. కలైసెల్వి తండ్రి ఉపాధ్యాయుడు. 'అచ్చంగా అబ్బాయిలానే పెంచారు నన్ను. దాంతో మగపిల్లలతో కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ ఆడేదాన్ని' అని నవ్వుతూ చెబుతారు. కలైసెల్వి మంచి వక్త కూడా. కాలేజీ రోజుల్లో అనేక వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. ఉద్యోగంలో చేరాక కూడా ఆకాశవాణిలో సైన్స్ మీద ఉపన్యాసాలు ఇచ్చారు. 'ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఇప్పటికీ పిల్లలకు పాఠాలు చెప్పడం అంటేనే ఇష్టం' అంటారామె.

## వైన్ ఫేషియల్, వైన్ థెరపీతో గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం? వైన్ ఫేషియల్, థెరపీ ఎలా చేయాలో తెలుసా?



ఫేషియల్ అనేది డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించి, ముఖం తాజాగా మరియు మెరుస్తూ ఉండేలా చేస్తుంది. కాబట్టి నెలకు రెండుసార్లు అంటే ప్రతి 15రోజులకొకసారి ఖచ్చితంగా ఫేషియల్ చేయించుకోవడం చాలా మంది మహిళలకు నిత్యకృత్యంగా మారింది. గోల్డెన్ ఫేషియల్ తో పాటు ఫ్రూట్ ఫేషియల్, మడ్ ఫేషియల్, ముత్యపు (సిల్వర్) ఫేషియల్, ఆయిన్ ఫేషియల్ ఇప్పుడు మహిళలకు అందాన్ని మెరుగుపరచుకునే వాటిలో ఇవి నంబర్ వన్ గా ఉన్నాయి. కాస్మోటాలజిస్ట్ ఆర్. ప్రియా స్త్రీలు తమ అందాన్ని మెరుగుపరుచుకోవడంలో స్పా మరియు థెరపీ వంటి బ్యూటీ ట్రీట్‌మెంట్‌ల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందించారు. మనం రెగ్యులర్ గా తినే పండ్లలో ద్రాక్ష పండ్లు ఒకటి. ద్రాక్ష గింజలు, ఆకు, ద్రాక్షపండులోని గుజ్జు ఇవన్నీ చర్మం ఆరోగ్యానికి బాగా సహాయపడుతాయి. ద్రాక్షలో విటమిన్ ఎ, సి మరియు డి పుష్కలంగా ఉన్నాయి. ఇందులో అమినో యాసిడ్ మరియు మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగపడే ద్రాక్ష ఇప్పుడు అందాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

వైన్ అందించే చర్మ సౌందర్య రహస్యలను పనీర్ ద్రాక్ష అని పిలువబడే నల్ల ద్రాక్ష నిజంగా ఆరోగ్యకరమైనది. ద్రాక్షతో తయారు చేసిన ఎరుపు, గులాబీ మరియు తెలుపు వైన్లను సౌందర్య చికిత్స కోసం ఉపయోగిస్తారు. ఈ వైన్లలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని సాగే ఫైబర్‌లను పునరుద్ధరించి చర్మం ముడతలను తగ్గిస్తాయి. ఈ విధంగా మీరు వృద్ధాప్య రూపాన్ని అందంగా నివారించవచ్చు. ఇలా వైన్ అందించే మరిన్ని చర్మ సౌందర్య రహస్యలను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం..

27నుండి బుధాదిత్య యోగంతో ఈ రాశులకి బంపర్ ఆఫర్ డబ్బేడబ్బు.. వైన్ ఫేషియల్ – ఎండ వల్ల ముఖం పాలిపోతుంది. తమ చర్మం అసలు రంగు వెలిసిపోయిందని, చర్మం డల్ గా కనిపిస్తోందని ఫిర్యాదు చేసే వారికి వైన్ ఫేషియల్ ఒక గొప్ప ఎంపిక. ఈ ఫేషియల్‌లో, ముఖాన్ని శుభ్రపరచడం, టోన్ చేయడం, స్క్రబ్ చేయడం మరియు సాధారణ ఫేషియల్ లాగా మసాజ్ చేయడం జరుగుతుంది. ఇతర ఫేషియల్స్ కంటే వైన్ ఫేషియల్ ఎక్కువ రంగును మరియు తక్షణ అందాన్ని ఇస్తుంది.

రుచిలో కాస్త చేదుగా ఉన్నప్పటికీ, ఈ చక్కెర బాదం మధుమేహం–కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది వైన్ థెరపీ వైన్‌తో మొత్తం శరీర చికిత్సను వైన్ థెరపీ అంటారు, ఇది శరీరాన్ని పునరుజ్జీవింపజేయడానికి మరియు కాంతివంతం చేయడానికి మరియు శరీరంలోని ముడతలను వదిలించుకోవడానికి. వృద్ధాప్యం వల్ల చర్మంలో ముడతలు వస్తాయి. దీనితో బాధపడేవారు వైన్ థెరపీ వల్ల ప్రయోజనం పొందవచ్చు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉల్లిపాయ రసం తాగండి, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది! చర్మసౌందర్యానికి వైన్ ను ఎలా ఉపయోగించాలి? నల్ల ద్రాక్ష గింజ మరియు చర్మాన్ని మెత్తగా చేసి శరీరమంతా పూయాలి. ఇది స్క్రబ్బర్ లాగా పని చేయడం వల్ల శరీరంపై రుద్దితే మృతకణాలు, మురికి తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంలో మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకుంటాయి. దీని తర్వాత 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయాలి. దీని తర్వాత వైన్ కలిపిన జెల్లు లేదా క్రీములను శరీరమంతా అప్లై చేయాలి.

చివరగా, వైన్ సీరంను వర్తించండి. దీంతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఇది శరీరానికి యవ్వన రూపాన్ని మరియు మెరుపును ఇస్తుంది. వైన్ స్పా– ఒక పెద్ద కుండలో 3 కిలోల నల్ల ద్రాక్షను వేసి, 10 లీటర్ల నీరు వేసి, ద్రాక్షను మెత్తగా మెత్తగా చేయాలి. వైన్ స్పా అంటే ఆ నీటిలో మూడు పావుగంట సేపు పడుకుని విశ్రాంతి తీసుకోవడమే. దీంతో చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. తాజా మరియు యవ్వన రూపాన్ని ఇస్తుంది. దీనికి రుసుము 2500 నుండి 3500 రూపాయల వరకు ఉంటుంది. ఇది వారి చర్మాన్ని బట్టి మారుతుంది.

వైన్ ఉపయోగించి బ్యూటీ ట్రీట్ మెంట్స్ తీసుకునేటప్పుడు గుర్తుంచుకోవల్సిన విషయాలను పొడి చర్మం ఉన్నవారు స్వీట్ వైన్ వాడాలి. వైట్ వైన్ వద్దు. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు రెడ్ వైన్ వాడటం మంచిది. ఇది చర్మ రంధ్రాలలోకి వెళ్లి మొటిమలు మరియు వీనల్ ట్యూమర్‌లను నివారిస్తుంది. డ్రై వైన్ సాధారణ చర్మం కోసం ఉపయోగించవచ్చు. ఇందులోని టార్టారిక్ యాసిడ్ మరియు మాలిక్ యాసిడ్ చర్మంలోని జిడ్డును నిలుపుకుని అదనపు అందాన్ని అందిస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు వారికి అదనపు మెరుపును అందించడానికి రెడ్ వైన్‌తో సమానమైన పెరుగును ఉపయోగించవచ్చు.





RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 25 జూన్ 2025

# దైవలీలలను ఛేదించతరమా

భారతదేశం అంటేనే అంతుచిక్కని మిస్టరీలకు పెట్టింది పేరు. భారతదేశం ఆధ్యాత్మికానికి నిలయం. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అద్భుతమైన దేవాలయాలు దర్శనమిస్తూనే వుంటాయి. అయితే వీటిలో కొన్ని మిస్టరీతో మిళితమై ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అలాంటి మిస్టరీలు ఇప్పటివరకూ వీడనే లేదు. పరిశోధకుల కన్నుకు కూడా వాటి అంతుచిక్కలేదు. మన దేశంలో ఎన్నెన్నో మిస్టరీలున్న దేవాలయాలు అనేకం వున్నాయి. వాటన్నిటికీ ఒక్కొక్క దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత కలిగివుంది. వాటి అద్భుతాలను తెలుసుకుందాం మహారాష్ట్రలో వున్న ఒక చిన్న గ్రామం. ఈ వూరిలోని ఏ ఒక్క ఇంటికి కూడా తలుపులుండవు. అయితే ఇక్కడ దొంగ తనాలు జరిగిన సంఘటన ఒకటి కూడా లేవు.

ఒకవేళ దొంగత నం చేస్తే అక్కడ వుండే శనిదేవుడు.. శని రూపంలో శిక్షిస్తాడని భక్తుల నమ్మకం. మరో విశేషం ఏంటంటే డబ్బులు దాచిపెట్టే బ్యాంకులకు కూడా ఇక్కడ వారు తాళాలు వేయరు.

**యాగంటి నందీశ్వరుడు**

ఆంధ్రప్రదేశ్‌లో ఇది ప్రసిద్ధిచెందిన క్షేత్రం. ఇక్కడ వున్న నంది విగ్రచహం మిస్టరీ ఇప్పటివరకూ వీడనేలేదు. మొదట్లో చిన్నగావున్న నంది విగ్రచహం రాను రాను పెరుగుతూ వచ్చి ఆలయప్రాంగణాన్ని ఆక్రమించుకుందని స్థానికులు చెబుతూంటారు. దీనికి సైంటిస్టులు చెప్పే మాట ఏమిటంటే.. ఆ రాయి పెరిగే స్వభావ గుణాన్ని కలిగివుందని, అందుకే ప్రతి 20 ఏళ్ళకు ఒక ఇంచి చొప్పున పెరుగుతూ ఉంటుందని అంటుం టారు. అయితే భక్తుల నమ్మకం మాత్రం అది కాదు. యుగాంతంలో ఆ నంది పైకి లేచి రంకె వేస్తుందని అక్కడి భక్తులందరూ నమ్ముతూవుంటారు..

**గాలిలో తేలే లేపాక్షిలో స్థంభం**

ఆంధ్రప్రదేశ్‌లోని ఆనంతపురం జిల్లాలో లేపాక్షి వుంది. ఇక్కడవున్న స్థం భాలు చాలా మిస్టరీగా మిగిలిపోయాయి. ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో నిర్మించారు. ఈ స్థంభం క్రింద పేపర్‌కానీ, క్లాత్‌కానీ ఈజీగా పట్టిం చేయొచ్చు. అంటే స్థంభానికి ఫ్ల%అ%ోర్‌కి మధ్య గ్యాప్ ఉంటుందన్నమాట. స్థంభం క్రింద ఫ్ల%అ%ోర్ ఏ సపోర్ట్ లేకుండా ఆలయాన్ని మోస్తుందని అర్థం. స్థంభం నేలని తాకకుండా ఆలయాన్ని ఎలా మోస్తుందో, ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేకపోయారు..

**తంజావూరులో మిస్టరీ**

తంజావూరులోని బృచహదీశ్వరాలయం ఇప్పటికి ఒక మిస్టరీగానే వుంది. దీనిని రాజరాజచోళుడు 11వ శతాబ్దంలో నిర్మించాడు. ఈ ఆలయంలో రచహ స్యం దాగి వుంది. ఈ ఆలయంలో దాగిన రచహస్యం నీడ. ఈ ఆలయపు నీడలు ఎవరికి కనిపించవు. సంవత్సరం పొడుగునా ఏ రోజు చూసినా.. సాయంత్రంవేళ ఆ దేవాలయం నీడలు భూమి మీద పడకపోవడంతో ఇది ఎవరికీ అంతుచిక్కని రచహస్యంగా మిగిలిపోయింది. అలాగే ఆ ఆలయానికి ఉపయోగించిన గ్రానైట్‌ను కూడా ఎక్కడ నుండి తీసుకోచ్చారనేది కూడా తెలియదు.

**పూరీజగన్నాథ్ ఆలయం**

పూరీజగన్నాథ్ ఆలయంలో నీడ ఎలాంటి సమయంలో కూడా కనిపించ దు. అంతేకాదు పూరీక్షేత్రానికి సమీపంలో బంగాళాఖాతం



సముద్రం వుంది. ఆ సముద్రపు శబ్దం కూడా ఈ ఆలయంలోకి వినిపించదు. ఆలయ సించహద్వారం వరకూ సముద్రఘోష వినిపిస్తుంది. అది దాటి లోపలికి వెళ్తే శబ్దం అనేదే వుండ దు. మరి ఆ టెక్నాలజీ ఏంటో కూడా అంతుచిక్కలేదు

**ప్రతీ ఇంట్లో పాములకు**

మహారాష్ట్రలోని షోలాపూర్ మ నం రోజూ ఉపయోగించే బెడ్ షీట్‌ల కు పెట్టిందిపేరు. ఇక్కడ ఒక వింత గ్రామం వుంది పేరు షెత్పల్.. ఈ గ్రామంలో పాములకు పూజ చేయ టం ఆనవాయితీ. ఈ గ్రామంలో ప్రతి ఇంట్లో పాములకు కూడా ఒక గది వుంటుంది. ప్రతి ఇంట్లో మనుష్య లు తిరిగినట్టే పాములు కూడా తిరుగుతూవుంటాయి. కాని ఇంతవరకూ ఆ గ్రామంలో ఏ పాము ఎవరినీ కరి చినట్టు కంప్లైంట్స్ కూడా లేవు. ఏమై నా పాము తిరుగుతోంది.. అంటేనే భయమేస్తోంది కదూ!

**తేళ్ళే కాపలా కాసే అమ్రోహా**


ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా అనే పుణ్యక్షేత్రం చుట్టూ కాపలాగా ఎవరుంటా రో తెలుసా, తేళ్ళు!! అవును.. ఇక్కడ ఆలయం లోపల.. చుట్టూ తేళ్ళు తిరుగుతూ నే వుంటాయి. ఒకటి కాదు, రెండు కాదు వేల సంఖ్యలో. అయితే ఇవి అక్కడకు వచ్చే భక్తులను కుట్టవు. వారు వాటిని పట్టుకుంటారు కూడా. తూర్పు గోదావరి జిల్లాలోని దివిలి గ్రామంలో తిరుపతి అనే ఊరు ఉంది అక్కడ వేంకటేశ్వర ఆలయం ఉంది అది ఎవరు ఎంత ఎత్తులో ఉంటే అంతే ఎత్తు లో కనిపిస్తుంది. ఇలాంటి ఎన్నో మిస్టరీలు మనదేశంలో ఉన్నాయి. వీటి రచహస్యా లు ఏంటి అన్నది మన శాస్త్రవేత్తలకు ఇంతవరకు అర్థం కాలేదు. ఇప్పటికి అవి మిస్టరీగానే ఉండిపోయాయి.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం



రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన 'హ్లాదినీ శక్తి' స్వరూపమే ఆమె అని 'శ్రీ చైతన్య చరితామృతం' వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు. పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. 'రాధాకుండం' అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా 'బృహత్ గౌతమీయ తంత్రం' పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీ మద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు 'రాధ' అనే నామాన్ని ప్రస్తావించిన వైనం 'దశమస్కంధం'లో (10.30.28) చూస్తాం. 'అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః' అనే ఈ శ్లోకంలోని 'ఆరాధితః' అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన 'వేదాంత శ్యమంతకం' వెల్లడించింది.'సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది' (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. 'రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని' అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే 'హరేకృష్ణ' మహామంత్రం. ఇందులోని 'హరే' అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. 'హరేకృష్ణ' మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

# సంసార వృక్షఫలం మోక్షమే!



భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. 'ముండకోపనిషత్తు' దీనిని ధ్రువపరుస్తున్నది. 'సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి' (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు. కానీ, ఈ పాంచభౌతికమైన శరీరంలో తాను ఉన్నట్లు, దానికంటే భిన్నమైనట్లు, దాన్ని వదులుకోవడమే శ్రేయస్కరమైనట్లు ఎప్పుడైతే భావిస్తాడో అప్పుడు మానవుడు పురుషార్థాలపట్ల దృష్టి పెడతాడు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అనే సూక్తిని ఆకళింపు చేసుకొని ధర్మకార్యాలే తలపెడతాడు. పరోపకార కర్మలకే ప్రాధాన్యమిస్తూ, యథోచితంగా లభించిన సంపదతో జీవితాన్ని కొనసాగిస్తూ, సుఖాలను అనుభవిస్తూ పరమ పురుషార్థమైన మోక్షం వైపు సాగుతాడు. మనం ఎప్పుడైతే నిష్కామబుద్ధితో కర్మలు చేస్తామో అప్పుడే ప్రకృతి బంధనాలనుంచి బయటపడగలుగుతాం. కర్మనే మనల్ని బంధిస్తుంది. అదే తిరిగి మనలను మోక్షం వైపు మళ్లిస్తుంది. 'కర్మ వై చిత్ర్యాత్ సృష్టి వైచిత్ర్యమ్' (సాంఖ్యం? 6-46). కర్మ వైచిత్రివల్లే ఈ విచిత్రమైన సృష్టి రచన జరిగింది. ఎప్పుడైతే కర్మబంధనాల నుంచి మనకు విముక్తి లభిస్తుందో, అప్పుడే విశ్రాంతి లభిస్తుంది. నదులు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరి నామరూపాలు విడిచి కనిపించకుండా పోయినట్లుగా, జ్ఞానికూడా నామరూపాలను విడిచి, పరాత్పరుడైన భగవంతున్ని చేరుకొంటాడు. ఇది నిష్కామకర్మ యోగం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి యోగి తన యోగాగ్నిలో కర్మలను దగ్ధం చేసుకోగలుగుతాడు. సంసార బంధనాలనుంచి బయటపడి మోక్షస్థితిని చేరుకొంటాడు.



# కైకేయిలో అంత స్వార్థమా?

**రామాయణంలో కైకేయి తన భర్త (దశరథుడు)ను కోరరాని వరాలు కోరడం న్యాయమేనా? తన కొడుకు (భరతుడు) మనసు తెలుసుకోకుండా స్వార్థబుద్ధిని చూపడం ఎంతవరకు ధర్మం?**

రామాయణం ఆత్మ ప్రధాన కావ్యం. రాముడు సాక్షాత్తు శ్రీమహా విష్ణువు. ఈ అప్రమేయ తత్త్వాన్ని మానవులు తెలుసుకునేందుకే 'కైకేయి పాత్ర' చక్కగా ఉపయోగపడింది. కైకేయి చేసిన 'రామ పట్టాభిషేక భంగం' అనేది పైకి తప్పు వలె కనిపించినా అది లోక శ్రేయస్సుకు జరిగిన మహోపకారంగానే భావించాలి. ఈ విషయం శ్రీరామునికీ తెలుసు కనుకనే చిన్నమ్మను తప్పు పట్టలేదు. ఇంకా, ఎక్కువగానే గౌరవించాడు. మంథరకూడా దేవతలతో ప్రేరేపితమైందే. దీని వెనుక 'రావణాసుర వధ' అనే ఒక బృహత్ కార్యం దాగి వుంది. ఇది జరగాలంటే, రాముడు అయోధ్యను విడిచి వెళ్లక తప్పదు. ఇంతేకాదు, దట్టమైన అడవులున్న అయోధ్య పరిసర ప్రాంత ప్రజలు ఆటు క్రూరమృగాలతోనూ, ఇటు రాక్షసులతోనూ పీడింపబడుతూ వున్నారు. 'దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ'కు రామ వనవాసం అనివార్యం. అసలు, 'కైకేయి వరాలు' కోరక పోతే రామాయణ కావ్యమే లేదు. అయోధ్య నుండి రాముడు బయటకు వెళ్లడానికి బలమైన కారణంగా 'కైకేయి ఉదంతాన్ని' పేర్కొనాలి. ఆమెకూ తెలుసు 'రాముడు తన తండ్రి మాట కాదనడని'. అందుకే, అలాంటి కోరరాని వరాలనే కోరింది. దాని వెనుక ఒక మాతృహృదయాన్ని చూపించడం గ్రంథకర్త గొప్పతనం. ఎంతమంది చెప్పినా కైకేయి తన పట్టుదల వదలలేదు. 'నువ్వు వరాన్ని ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని' దశరథుడిని బెదిరించింది కూడా. తల్లిని వారించే శక్తి ఒక్క భరతుడికి మాత్రమే ఉంది. కానీ, ఆ సమయంలో అతను మేనమామల దగ్గర ఉన్నాడు. వరాలు, శాపాలు మానవ ప్రవృత్తికి సంబంధించినవే. అవి అన్నీ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించే పుట్టాయన్నదీ గమనార్హం.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 25 జూన్ 2025

# గురితప్పిన కత్తి



**విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు.. తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని తల్లితో కలిసి వెళ్తూ, దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. ఆ యువతిని కాపాడినందుకు ఆమె తండ్రి ఇచ్చే బహుమానాన్ని నిగమశర్మ అనే బ్రాహ్మణునికి వచ్చేలా చేశాడు. ఆ తర్వాత, రత్నకూట నగరానికి చేరుకున్నాడు. అక్కడ రాజు ఇవ్వజూపిన బంగారానికి ఆశపడి, దేవభట్టు అనే బ్రాహ్మణ దంపతులు తమ కుమారుణ్నే బలివ్వబోయారు."అన్నా! చూశావా ఈ దారుణం. నా తండ్రి చివరికి నన్ను బలివ్వడానికి సిద్ధపడ్డాడు" అన్నాడు గుణసాగరుడు గోలుగోలున ఏడుస్తూ. విజయభాస్కరుడు అతణ్ని ఓదార్చాడు. దేవభట్టు ముందుకు వెళ్లి.. "అయ్యవారూ! నేను మీ కుమారునికి అభయమిచ్చాను. అతనికి బదులుగా నన్ను రాజుగారి దగ్గరికి తీసుకు వెళ్లండి. మీ కుమారుడినని చెప్పండి. నన్ను బలి ఇచ్చి, ఆ బంగారు విగ్రహాన్ని పొందండి" అన్నాడు.దేవభట్టుకు ఆశ్చర్యం, ఆనందం ముప్పిరిగొన్నాయి. అతడి భార్య ఈ పనికి ముందు ఒప్పుకోలేదు. కానీ, విజయభాస్కరుని పట్టుదల వల్ల ఆమెకూడా సరేనన్నది.**

చివరిలో విజయభాస్కరుడు ఒక షరతు పెట్టాడు. దానిప్రకారం.. 'రాబోయే బహుమతిలో సగభాగం గుణసాగరునికి ఇవ్వాలి. అతణ్ని కూడా మిగిలిన పిల్లలతో సమానంగా చూడాలి'. అందుకు దేవభట్టు దంపతులు ఒప్పుకొన్నారు. ఆ మరునాడు తల్లికి తెలియకుండా దేవభట్టు దంపతుల వెంట వెళ్లాడు విజయభాస్కరుడు. వాళ్లు ముగ్గురినీ తీసుకుని మర్రిచెట్టు వద్దకు వెళ్లాడు చంద్రావలోకుడు. అక్కడ విజయభాస్కరుణ్ని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లూ చేతులను దేవభట్టు దంపతులు పట్టుకున్నారు. మరోక్షణంలో కత్తివేటు పడబోతున్నదనగా.. "ఆగు" అన్న అరుపు వినిపించింది. అప్పుడు ఆ బ్రహ్మరాక్షసుడు.. "రాజా! చూశావా.. ఆ దంపతులిద్దరి కన్నుల్లో చుక్కనీరు లేదు. పైగా వాళ్ల ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. నాకేదో అనుమానంగా ఉంది. ఈ కుర్రాడు వాళ్ల కొడుకేనా? సరిగ్గా కనుక్కో" అన్నాడు హుంకరిస్తూ. చంద్రావలోకుడు కత్తి ఝళిపించాడు. దేవభట్టు దంపతులు గడగడ వణికిపోయారు. అప్పుడు విజయభాస్కరుడు కల్పించుకుని.. "అయ్యా! నన్ను కొడుకుగా భావించమని నేనే వాళ్లతో చెప్పాను. నేను స్వచ్ఛందంగానే బలి కావడానికి వచ్చాను. ఇందులో వారి తప్పేమీ లేదు" అని చెప్పాడు. "బలి కావడానికి స్వచ్ఛందంగా వచ్చావా? ఎవడవురా నువ్వు" అన్నాడు బ్రహ్మరాక్షసుడు విస్తుపోతూ. "నేను విక్రమార్క మహారాజుగారి మనవడిని. నాపేరు విజయభాస్కరుడు" చెప్పాడతను.

ఆ మాటలు వింటూనే బ్రహ్మరాక్షసుడు కూర్చున్న చోటునుంచి గబుక్కున లేచాడు. విజయభాస్కరుని ముందు సాగిలపడ్డాడు.

"దేవా! బేతాళుడు మా ఏలిక. ఆయనకు ప్రభువు విక్రమార్కులవారు. వారి మనుమలంటే.. మీరు మాకు పూజనీయులు. నా తప్పిదాన్ని మన్నించండి. ఈ చంద్రావలోకుడి వల్లే నాకు మీ దర్శనం కలిగింది. ప్రభూ! నాకు మీ పాదస్పర్శను అనుగ్రహించండి. దానివల్ల శాపవిమోచనం పొందుతాను" అని వేడుకున్నాడు.విజయభాస్కరుని పాదాలను తాకగానే బ్రహ్మరాక్షసుడు తేజోరూపాన్ని ధరించి, అక్కడినుంచి వెళ్లిపోయాడు.

అప్పుడు చంద్రావలోకుణ్ని ఉద్దేశించి.. "రాజా! మీరు చెప్పిన ప్రకారం ఆ బంగారు విగ్రహాన్ని ఈ దంపతులకు ఇప్పించండి" అన్నాడు భాస్కరుడు.

చంద్రావలోకుడు ఆనందంగా అంగీకరించాడు.

"కుమారా! నువ్వు మాకు మహోపకారం చేశావు. నాతోపాటు నా రాజ్యానికి వస్తే నిన్ను సోదరునిలా చూసుకుంటాను" అన్నాడు.

కానీ, ఆ ప్రతిపాదనకు విజయభాస్కరుడు అంగీకరించలేదు. దేవభట్టు ఇంటికి వెళ్లి, తన తల్లిని తీసుకుని ఆ రాజ్యంనుంచి నిష్క్రమించాడు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత శోభావతి అనే పట్టణానికి చేరుకున్నాడు.

ఆ పట్టణాన్ని ఏలే యశస్కరుడు సహృదయుడు అని తెలుసుకుని, ఒకనాడు కొలువు కూటానికి వెళ్లాడు విజయభాస్కరుడు. అతని రూపురేఖలను గమనించిన ఆ రాజు.. "కుమారా! ఎవరు నువ్వు? నీది ఏ దేశం? నీ తల్లిదండ్రులెవ్వరు? ఏపని మీద ఇక్కడికి వచ్చావు?" అని ఔదార్యంతో ప్రశ్నించాడు.

అందుకు సమాధానంగా..

"నా పేరు విజయభాస్కరుడు. నేను క్షత్రియుణ్ని. ఒక కారణం చేత తండ్రికి దూరమై, నా తల్లితో కలిసి ఈ పట్టణానికి వచ్చాను. ప్రస్తుతం ఉద్యోగం కోరి మీ కొలువుకు వచ్చాను. నెలకు నూరు వరహాలు వేతనంగా ఇచ్చి, నీచపు పనులకు వినియోగించకుండా ఉంటే మీ కొలువులో ఉండగలను" అని విజయభాస్కరుడు చెప్పాడు.

"సరే.. నువ్వు కోరినంత వేతనం ఇస్తాను. నీకేం ఉద్యోగం ఇవ్వాలో తరువాత ఆలోచిద్దాం" అని అప్పటికి యశస్కరుడు కొలువు చాలించాడు.

ఆనాటినుంచి రాజోద్యోగులకు ఉచితమైన వేషాన్ని ధరించి, ప్రతిరోజూ కొలువుకు వెళ్లేవాడు విజయభాస్కరుడు. అతనికి ఏ పనీ చెప్పకుండా తన ఎదురుగా కూర్చోబెట్టుకునేవాడు యశస్కరుడు.

అలా కొంతకాలం గమనించిన తరువాత, విజయభాస్కరుని గుణశీలాలను గురించి యశస్కరుడు ఒక అంచనాకు వచ్చాడు. అంతఃపుర రక్షణాధికారిగా నియమిస్తూ ప్రకటన పత్రాన్నిచ్చాడు. విజయభాస్కరుడు బాధ్యతలు చేపట్టాడు. ఆనాటినుంచి అంతఃపురంలో భద్రత కట్టుదిట్టం అయింది. కొద్దిరోజులు అంతా బాగానే గడిచింది.

యశస్కరునికి ముగ్గురు రాణులు ఉన్నారు. మూడురోజులకు ఒకరి వద్ద చొప్పున రాజు తన భార్యలతో గడుపుతుంటాడు. విజయభాస్కరుని రాక తరువాత అంతఃపురంలో పోతుటీగకు కూడా ప్రవేశం లేకుండా పోయింది. స్త్రీలకు సైతం రాకపోకలు సాగించాలంటే అనుమతి తప్పనిసరి అయింది.

యశస్కరుని చిన్నభార్య పేరు మంజువాణి. ఆమెకు సుముఖుడనే మంత్రితో సంబంధం ఉండేది. భర్త తన వద్దకు రానిరోజుల్లో సుముఖుణ్ని రహస్యంగా తనవద్దకు రప్పించుకునేది. కానీ, విజయభాస్కరుని వల్ల మంజువాణి ప్రేమ కలాపాలకు ఆటంకం ఏర్పడింది.దాంతో ఒకరోజు సుముఖుడు స్త్రీవేషం ధరించి, కొన్ని నకిలీ పత్రాలు తయారుచేసి.. అతికష్టం మీద మంజువాణి వద్దకు వెళ్లాడు. తెల్లవారుజామున మళ్లీ స్త్రీవేషంలోనే తిరిగి బయటికి వెళ్లడానికి ప్రయత్నించబోతే.. "తెల్లవారే వరకు బయటికి వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు" అని విజయభాస్కరుడు అడ్డుకున్నాడు.

అప్పుడు మంజువాణి కలగచేసుకోవాల్సి వచ్చింది. స్వయంగా తానే విజయభాస్కరుడు ఉండేచోటుకు తరలివచ్చి, మంత్రిని ఎలాగో బయటికి పంపగలిగింది. కానీ, విజయభాస్కరుడి రూపలావణ్యాలను చూసేసరికి ఆమెకు కన్ను చెదిరిపోయింది. ఆ రోజంతా ఆమెకు మనసు మనసులో లేదు. రాత్రివేళ పనేమీ లేకపోయినా విజయభాస్కరుడు ఉన్నచోటుకు వెళ్లి, ఏదో ఒకటి కల్పించుకుని మాట్లాడటం మొదలుపెట్టింది. రెండర్థాలు వచ్చే మాటలతో అతణ్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది. కానీ, అనుభవ లేమితో విజయభాస్కరుడు ఆమె చెప్పేది సరిగా అర్థం చేసుకోలేకపోయాడు.

"అతడికి ముల్లోకాలనూ మోహింప చేయగలిగిన సౌందర్యం ఇచ్చిన బ్రహ్మదేవుడు.. కాస్తంత రసికత్వాన్ని కూడా ఇచ్చి ఉంటే నాకీ పాట్లు లేకపోవును కదా!" అన్నది రాణి.. దాసిముందు గోడు వెళ్లబోసుకుంటూ.

"మాటలతో లాభం లేనప్పుడు క్రియలోకి దిగడమే!" అని సలహా చెప్పింది దాసి.ఆమె సలహాను అనుసరించి మరునాటి రాత్రి, విజయభాస్కరుడు కత్తి చేతబట్టుకుని పహరా కాస్తుండగా వెనుకమాటుగా వెళ్లి అతణ్ని కౌగిలించుకుంది మంజువాణి. విజయభాస్కరుడు అతిప్రయత్నం మీద ఆమె పట్టు విడిపించుకున్నాడు.

"ద్రోహురాలా! ఎంత పనిచేశావు? నిన్నేం చేసినా పాపం లేదు" అంటూ కత్తి ఎత్తి.. చంపడానికి చేతులురాక దాన్నక్కడే పడేసి విసవిసా వెళ్లిపోయాడు.

కామం తీరకపోతే క్రోధం ఆవేశిస్తుంది. అటువంటి క్రోధం మానవుణ్ని మూఢుణ్ని చేస్తుంది. మంజువాణి అనాలోచితంగానే కిందపడ్డ కత్తిని చేతిలోకి తీసుకుంది. వెళ్లిపోతున్న విజయభాస్కరునిపైకి విసిరింది.

ఆమె దురదృష్టం.. కత్తి గురి తప్పింది. వెనుకవాటున కత్తి వస్తున్నదని గమనించని విజయభాస్కరుడు ముందుకు వెళ్లిపోయాడు. మంజువాణి మందిరంలో దూరడానికి అక్కడే కాచుకుని కూర్చున్న సుముఖుడి గుండెల్లో దిగింది ఆ కత్తి. ఆ దృశ్యం చూసి, మంజువాణి మ్రాన్పడిపోయింది. ఆమె దాసి రంగప్రవేశం చేసి.. మంత్రి సుముఖుని మృతదేహాన్ని ఎత్తి కందకంలో పడదోసింది. ఆ తతంగమంతా పూర్తయ్యేసరికి తెల్లవారింది.

అప్పుడు యశస్కరుని వద్దకు వెళ్లి..

"మహారాజా! విజయభాస్కరుడు చేసిన దుష్కృత్యం చూశారా? మహారాణిగారిపై అత్యాచారం చేయబోయాడు. మాకేం చేయాలో తోచక, మంత్రి సుముఖులవారికి కబురు చేశాం. అతగాడు ఆయనతో ఘర్షణ పడుతున్నాడు. ఏం చేస్తాడో ఏమో.. మీరే కాపాడాలి" అన్నది దాసి.

యశస్కరుడు పరుగు పరుగున వచ్చాడు. అక్కడ ఎవరూ లేరు. ఇంతలో భటులు వచ్చి.. 'సుముఖుల వారి శవం కందకంలో తేలుతున్నది' అని వార్తను అందించారు. దాంతో కోపోద్రిక్తుడైన రాజు సూటిగా విజయభాస్కరుని ఇంటికి వెళ్లాడు. అప్పటికే తన తల్లితో కలిసి, ఆ రాజ్యం విడిచిపెట్టి పోవడానికి సిద్ధమవుతున్న భాస్కరుణ్ని బంధించాడు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టాడు. తన కళ్లముందే దాసి చెప్పిన సాక్ష్యాన్ని విన్న విజయభాస్కరుడు నిశ్చేష్టుడయ్యాడు.

"దీనికి నీ సమాధానం ఏమిటి? నువ్వు నేరం చేయలేదని నిరూపించుకోగలవా?" అన్నాడు యశస్కరుడు.

తను నిరపరాధినని నిరూపించే సాక్ష్యమేదీ లేదు. 'సుముఖుడు ఎలాగూ చనిపోయాడు. ఇకనుంచైనా మంజువాణి బుద్ధి తెచ్చుకుని తన ప్రవర్తన చక్కదిద్దుకుంటే అంతే చాలు!' అనుకున్నాడు విజయభాస్కరుడు. రాజు అడిగినదానికి సమాధానం చెప్పకుండా మౌనం దాల్చాడు. "ఇతడు మౌనంగా ఉండటాన్ని బట్టి నేరం చేసినట్లు తెలుస్తున్నది. ఈ తప్పునకు సరైన దండన ఉరిశిక్ష" అని తన అభిప్రాయం చెప్పాడు న్యాయ మంత్రి.

కానీ, యశస్కరునికి మనసు ఒప్పలేదు.

"ఇతడి ముఖంలో ఎక్కడా అపరాధభావం లేదు. నేరం చేసి ఉంటాడంటే అంగీకరించ లేకపోతున్నాను. ప్రత్యక్ష సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇతడికి ద్వీపాంతరవాస శిక్ష విధిస్తున్నాను" అని తీర్పు చెప్పి, సింహాసనం నుంచి పైకి లేచాడు యశస్కరుడు. బంధితుడైన విజయభాస్కరుణ్ని భటులు సముద్రతీరానికి తీసుకుపోయి ఓడ ఎక్కించారు.

అన్నెంపున్నెం ఎరుగని తన కుమారునికి అంతటి శిక్షపడిందని తెలిసి చారుమతీదేవి కన్నీరు మున్నీరుగా విలపించసాగింది.

ఆ రాత్రికి యశస్కరునికి నిద్రపట్టలేదు. మారువేషం ధరించి పట్టణంలో తిరుగాడసాగాడు. ఒక ఇంటి అరుగుమీద కూర్చుని ఉండగా లోపలినుంచి వినిపించిన ఆ ఇంటివారి మాటలు అతణ్ని ఆలోచనలో పడేశాయి.

"ఆ పిల్లవాణ్ని శిక్షించడం అన్యాయం" అన్నది ఓ స్త్రీ గొంతు.

"అన్యాయం అంటావేమిటి? మహారాణినే చెరబట్టాలని ప్రయత్నించినవాణ్ని శిక్షించరా? రాజుగారింకా మంచివాడు కాబట్టి ఉరి తీయించలేదు" అన్నాడు భర్త.ద"ఆ మంజువాణికి సుముఖుడికి ఉన్న సంబంధం.. మీ మహారాజుకి తప్ప లోకానికంతటికీ తెలుసు. అర్ధరాత్రిపూట అత్యాచారం జరిగితే అంతఃపురంలో ఎవరూ లేనట్లు ఎక్కడో ఉన్న మంత్రిగారికి కబురు చేశారట. ఎక్కడన్నా విన్నామా ఈ విడ్డూరం?! మీకూ, మహారాజుకూ మతి లేకపోతే సరి. నాకే గనక న్యాయాధికారం ఇస్తే తేల్చి ఉండేదాన్ని వీళ్ల సంగతి" అన్నది భార్య. ..ఆ మాటలన్నీ జాగ్రత్తగా విన్న యశస్కరుడు తిరిగి అంతఃపురానికి వచ్చాడు. మరునాడు తెల్లవారుతూనే ఆ భార్యాభర్తలను, విజయభాస్కరుని పొరుగువారిని కూడా కొలువుకూటానికి రప్పించాడు.

ముందుగా పొరుగువారిని ప్రశ్నించి, విజయభాస్కరుని ప్రవర్తన గురించి తెలుసుకున్నారు. వాళ్లంతా ముక్తకంఠంతో అతడు సత్యసంధుడని, ఏ మచ్చలేని గుణశీలాలు కలవాడని చెప్పారు.ఆ తరువాత గతరాత్రి తనకు జ్ఞానోదయం కలిగించిన స్త్రీమూర్తికి నమస్కరించి.. "తల్లీ! నేను న్యాయం చేయలేని అసమర్థుడినయ్యాను. దయచేసి ఈ సమస్య తీర్చు. నీకు అన్ని అధికారాలూ అప్పగిస్తున్నాను" అన్నాడు.ఆమె ముందుగా తబ్బిబ్బు పడ్డా, రాజు ప్రోత్సాహంతో కార్యరంగంలోకి దూకింది. మంజువాణి మందిరంలో శోధించి, సుముఖుడు ఆమెకు రాసిన ప్రేమలేఖలు వెలికి తీసింది. ఆ తరువాత దాసీలను విడివిడిగా ప్రశ్నించి.. వారి సాక్ష్యాలన్నీ ఒకదానికొకటి పొంతన లేవని తేల్చింది. దాంతో యశస్కరుడు హతాశుడైపోయాడు. ద్వీపాంతరానికి పంపిన ఓడను హుటాహుటిన వెనక్కి పిలిపించండని ఆజ్ఞలు జారీ చేశాడు. కానీ, అప్పటికే పరిస్థితి చేయిజారిపోయింది.


## ఎవ్వల కర్మ ఆల్లదే.. అత్యాశకు పోయి బిచ్చపాయినెకు

## బదులు ముక్కు, శెవులు కోయించుకున్న మంత్రి



ఒక రాజ్యానికి రాజు, మంత్రి ఉండెటోల్లు. ఇద్దరు మంచోల్లే! కాకుంటే.. మంత్రే జర ఆశపోతు. పైస అత్తందంటే.. పానం బోయినా వాయె గానీ పైస గావాలనెటోడు. ఆల్ల రాజ్యంలనే ఒక బిచ్చపాయినె ఉంటుండే. చిన్నప్పుడే ఆని అవ్వ - అయ్య సచ్చిపేయిండ్లు. ఎన్క ముంగట ఎవ్వలు లేకపోయెటాల్లకు.. ఆల్లనీళ్లను అడుక్కుంట బతుకుతుండె. పొద్దుగాల లేవంగనే.. ఇల్లిల్లు తిరుక్కుంట, గంట గొట్టుకుంట అడుక్కుంటుండె. ఇక ఆ రాజ్యానికి రాజు.. కవులు, పండితులు, ఆల్లు ఈల్లు ఎవ్వల్లచ్చినా.. ఉత్తి చేతులతోని వంపెటోడు గాదు. గీ ముచ్చట ఎరుకైన ఆ బిచ్చపాయినె ఎట్లనన్న రాజుతానికి వోయి దానం బట్టాలెనని అనుకున్నడు. పొద్దుగాలనే రాజు తానికి వోయి, గనగన గంట గొట్టిండు. "దానం బట్టనీకి ఎవలో అచ్చిండ్లు. ఆల్లను తోల్క రా!" అంట సిపాయికి జెప్పిండు రాజు. ఆన్ని రాజు తానికి దోల్కవోయిండు సిపాయి. అయితే.. బిచ్చపాయినెకు ఓ ఊతపదముంది. ఎవ్వలు దానం జేసినా.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంటడు. రాజు తానగూడ గట్లనే అంట చెయ్యి జాపిండు. రాజుకు ఆని మాటలు కొత్తగ గొట్టినయి. బటులకు జెప్పి ఆనికి బొచ్చెనిండ పైసలిప్పిచ్చిండు. ఇదంత జూత్తున్న మంత్రికి ఎట్లనో అనిపిచ్చింది. 'ఉత్తి పుణ్యానికి బొచ్చెడు పైసలు దొబ్బుక వోయిండు! ఎట్లనన్న ఆయిన్ని పోతం బెట్టాలె!' అనుకున్నడు. అన్ని దగ్గరికి విల్సుకొని.. "రేపు మల్ల రా!" అంట జెప్పిండు. తెల్లారిగూడ రాజు తానికి అచ్చిండు బిచ్చెపాయినె. ఆడు అచ్చేది దూరంకెల్లి జూశిన మంత్రి.. అన్ని దగ్గరికి విల్సుకున్నడు. "అరేయ్! నీ నోట్లెకెల్లి కంపు ఆసనత్తందట. నువ్వు రాజుగారి మొకం సూసుకుంట మాట్లాడకు" అంట జెప్పిండు. రాజు తానికి వేయినంక, ఈడు రాజు ఈపుకెల్లి మొకం బెట్టి.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అంట మొదలువెట్టిండు. ఎన్కకు తిర్గి మాట్టాడుట్ల రాజుకు కోపం నశాలానికి అంటింది. గదే ముచ్చట మంత్రితోని అన్నడు. మోక ఎప్పుడు దొర్కుతదా అని సూత్తున్న మంత్రి.. "అయ్యా! మీ నొట్లెకెల్లి కంపు ఆసనత్తందట. గందుకే ఈపు దిక్కు దిర్గి మాట్లాడుతుండు" అంట జెప్పిండు. ఆ మాటినంగనే ఆని మీద రాజుకు మస్తు కోపమచ్చింది. పాపమంట దానంజేత్తె.. పతీజంత తీశిండని, ఆనికి బుద్ధి జెప్పాల్నని అనుకున్నడు. అన్ని విలిశి.. 'ఈ కాయిదం దెచ్చినోల్ల ముక్కు, శెవులు కోయింండ్రి' అంట రాశి, మడ్తవెట్టి ఆనికి ఇచ్చిండు. "దీన్ని దీస్కవోయి తలారికియ్యి. నూరు ఎండి రూపాలిత్తడు" అంట జెప్పిండు రాజు. ఇగ 'ఎప్పుడా !?' అని కాసుగ్గాసున్న మంత్రి.. ఆడు అవుతలికి రాంగనే ఆని తానికెల్లి కాయితం గుంజుకున్నడు. "చల్!" అంట ఆన్ని అవుతలికి ఎల్లగొట్టిండు. శేతులకచ్చిన కొత్తలు ఎటుగాకుంట వాయెనన్న బాధతోని.. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట వేయిండు ఆ బిచ్చపాయినె. మన మంత్రి.. ఎంటనే కాయితం దీస్కోని తలారి తానికి వోయిండు. ఆ తలారాయినె కొత్తోడు. ఆ దినాన్నె కొలవుల జేరిండు.. ఆనికి మంత్రి ఎవలో దెల్వది. మంత్రి ఇచ్చిన కాయితం సదివి.. ఎంటనే ముక్కు, శెవులు గోసి శేతుల వెట్టిండు. లబోదిబో అనుకుంట మంత్రి నెత్తీనోరు గొట్టుకుంట మొత్తుకున్నడు. ఎప్పటి తీర్గనే తెల్లారి అడుక్కునేందుకు రాజు తానికి వోయిన బిచ్చపాయినె ముక్కు, శెవులు మంచిగుండె వరకు రాజు పరేశానైండు. అంతట్లకే ముక్కు, శెవులకు పట్టీలు గట్టుకొని అచ్చిన మంత్రిని సూడంగనె.. ముచ్చటంత అర్తమైంది. 'ఎవ్వల కర్మ ఆల్లదే' అనుకుంట బిచ్చపాయినె రాజు ముంగట శెయ్యి జాపిండు. కతంత ఎరుకైన రాజు పకపక నవ్వింది.

# అమ్మే తొలి గురువు



పుస్తకాలనూ, మనుషులనూ, పరిసరాలనూ, జీవితాలనూ.. అన్నిటినీ, అందరినీ.. చదవడం మాకు నేర్పింది అమ్మే. అందుకే.. ఆమే మా తొలి గురువు. ఎవరి అమ్మ వాళ్లకు గొప్ప. అలాగే మా అమ్మలా ఏ తల్లీ ఉండదేమో అన్నంత గొప్ప.. మాకు మా అమ్మ!చిన్నప్పుడు మాకు ఆటల్లో (నే అనుకోండి) ఎవరితోనైనా చిన్నపాటి గొడవొస్తే.. వెంటనే కాకపోయినా, తరువాతైన అమ్మ దగ్గరికి పరిగెత్తి వెళ్లి చెప్పేవాళ్లం. ఫలానా శ్యామల ఇట్లా అన్నదని చెబితే.. అమ్మ ఎందుకనో వెంటనే స్పందించేది కాదు. పనంతా అయ్యాక.. "ఆఁ! ఇప్పుడు చెప్పు.. ఏమైంది?" అని అడిగేది. అప్పటికి మా కోపమో, బాధో సగం చల్లబడేది. మేం మళ్లీ.. 'శ్రీరాముని చరితమునూ తెలిపెదమమ్మా!' అన్నట్టుగా.. శ్యామల అన్న మాటలు చెప్పేవాళ్లం. అప్పుడు అమ్మ.. ప్రాసిక్యూషన్ లాయర్ లా.. "అసలు ఎక్కడ మొదలైందో చెప్పు! నువ్వు ఏమనకుండనే శ్యామల గట్లెందుకంటది? ముందు లొల్లి ఎట్ల పుట్టిందో చెప్పు!" అనడిగేది. మేం మొత్తం చెప్పాక.. మా తప్పయితే.. "గదే మరి, గట్ల చెప్పు! నువ్వన్న మాట మొదలే చెప్పవేంది? నువ్వు అట్ల అంటె.. గా పిల్ల గిట్లన్నది. నువ్వు అట్ల మాట్లాడుడు తప్పు గాదా! రేపు బడికి పోయినంక శ్యామలతోని చెప్పు.. 'నాదే తప్పయింది' అని సరేనా?" అనేది. ఒకవేళ అవతలి వాళ్లది తప్పయితే.. "సరేలే! నీదేం తప్పు లేదు. ఆ పిల్లకు అట్ల ఎందుకు అనిపించిందో! ఎందుకు అన్నదో! ఇగ ఆ సంగతి ఒదిలిపెట్టు. అట్లని మాటలు గిన బంజేసేవు.. అదింకా తప్పు!" అని చెప్పేది. మాకు శత్రువులే లేరు. ఎవరినైనా కలుపుకొని పోవడమే తప్ప.. గొడవ పెట్టుకోవడం, మాటలు మానేయడం మాకు తెలియదంటే.. అది అమ్మ పెంపకంలోని గొప్పదనమే! అమ్మ మాకు రకరకాల కథలు చెప్పేది. జంతువుల కథలు, రాజుల కథలు, దేశభక్తి కథలు, నీతి కథలు.. ఇలా ఎన్ని చెప్పినా, అందులో మాకు ఉపయోగపడే ఏదో ఒక విషయం తప్పకుండా ఉండేది. అలా లేని మూసకథలు అసలు చెప్పేదే కాదు. మా పిల్లలను కూడా కథలు చెప్పింది అమ్మ. సహజంగా అమ్మకు హాస్యం ఇష్టం. అక్బర్ బీర్బల్, తెనాలి రామకృష్ణ, మౌల్వీ నసీరుద్దీన్ కథలు బాగా చెప్పేది. ప్రతి మామూలు సందర్భంలోంచి ఎంతో కొంత హాస్యం వెతుకుతుంది. ఏ విషయమైనా ఆమె చెప్పే విధానంలోనే నవ్వు వస్తుంది. ఒకసారి మా ఇంటికి బాగా రాత్రయ్యాక బంధువులొచ్చారు. అన్నం అయితే వండుతారు గానీ.. పల్లెటూర్లో అప్పటికప్పుడు కూరలేముంటాయి? ఆపద్బంధువుల్లాగా వడియాలు, మామిడి వరుగులు, చల్ల మిరపకాయలు, చిట్లపొడి, కందిపొడి, ఊరగాయలు ఇలాంటి సందర్భాల్లో పనికి వచ్చేవి. ఉన్న కూరలు మగవాళ్లకు వేసి.. అదనంగా చింతకాయ పచ్చడి వడ్డించింది అమ్మ. వెంటనే అందులో పెద్దాయన.. "ఆహాఁ! గింత రాత్రి అయినా ఎంతమంచి భోజనం పెట్టినవే శకుంతలా! నీచేత ఏది చేసినా అమృతం! గీ చింతకాయ తొక్కు ఇంట్ల ఉంటె ఏ రంది ఉండది. కన్నతల్లి ఉన్నట్టె!" అన్నాడు లొట్టలేసుకుని తింటూ. "అట్లనే గీ కన్నతండ్రిని గూడ తిని చెప్పండి, బాగున్నదో లేదో!" అంటూ మామిడికాయ నిలువ పచ్చడిని కంచంలో వేసింది అమ్మ. కొంచెం సేపటికి ముసలాయనకు విషయం అర్థమై పకాలించి నవ్వాడు. "ఏమి జోకు ఏసినవే మనుమరాలా! పోతన వంశస్తురాలివైతివి. నీక్కూడా కవిహృదయం ఉన్నది" అని అమ్మను మెచ్చుకున్నాడు. ఎవరింటికీ.. వాళ్లు పిలవకుండా భోజనాల సమయంలో వెళ్లొద్దని అమ్మ చెప్పేది. ఎందుకంటే వాళ్లు మనల్ని తినమనకుండా ఉండలేరు. ఒకవేళ అంటే గనక.. అందుకు సరిపడా భోజనం ఉండకపోతే వాళ్లను ఇబ్బంది పెట్టినవాళ్లం అవుతాం! అదే మనింట్లో మనం ఏది తింటున్నా.. ఆ సమయంలో ఎవరైనా వస్తే, వాళ్లకు ఇవ్వకుండా తినొద్దని ఇప్పటికీ చెబుతుంది. మేం ఎవ్వరితోనూ ఒక్కమాట కూడా అనిపించుకోకుండా ఉండాలని అమ్మ కోరిక. చిన్నప్పుడు ఏ ఊరెళ్లినా, బయల్దేరే ముందే..'అక్కడ పిచ్చి వేషాలు వెయ్యం! ఎవ్వరితోనూ లొల్లి పెట్టుకోం! ఏది పెడితే అదే తింటం! గిదే కావాల్నని సతాయించం! పెద్దోళ్లు మాట్లాడుకుంటుంటె అక్కడ ఉండం!' ఇలాంటి ఎన్నో వాగ్దానాలు మా చేత చేయించేది. మేం ఆ లక్ష్మణ రేఖ కొంచెం దాటినా.. అమ్మ చూపులకే భయం వేసి సర్దుకునేవాళ్లం.'మన పిల్లల తప్పులు మనం తెలుసుకుని మందలించి, బుజ్జగించి, తెలియజెప్పి సరిచేయాలి. పిల్లల్ని ఏమీ అనొద్దు అనుకుంటే.. భవిష్యత్తులో లోకం వాళ్లను ఏదైనా అంటుంటే, అప్పుడు మనం చూస్తూ ఉండాల్సి వస్తుంది' అనేది అమ్మచెప్పే సూత్రం. మనవళ్లపైనా, మనవరాలిపైనా ఎంతప్రేమ చూపుతుందో.. అంతగానూ వాళ్లమీద జోకులేసి నవ్వడానికి అమ్మవెనుకాడదు. అమ్మకు జ్ఞాపకశక్తి చాలా ఎక్కువ! ఇప్పటికీ తొంభై ఏళ్ల వయసులో కనీసం ఎనభై అయిదేళ్ల కిందటి సంగతులు, వ్యక్తుల పేర్లు, ఊర్ల పేర్లు సహా చెబుతుంది. మాన్యులనుంచి సామాన్యులవరకు.. అందరూ, అన్నీ ఆమెకు గుర్తే! అమ్మకు చెట్లంటే ప్రాణం. నీళ్లు చేది పోసి మరీ ఎన్ని చెట్లను పెంచిందో! పుట్టిన పదిహేను రోజులకే తల్లిని పోగొట్టుకున్న అమ్మ.. తండ్రి ప్రేమకూ నోచుకోలేదు. కానీ, తన ప్రేమను నిండుగా, మెండుగా మాకందించింది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 25 జూన్ 2025

## నడుము చూపిస్తూ హొయలు పోతూ...

# లెజెండ్ బ్యూటీ కవ్వింత



మోడల్‌గా కెరీర్ ను ఆరంభించి ఆ తర్వాత సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సోనాల్ చౌహాన్. తెలుగు లో ఈ అమ్మడు రెయిన్ బో అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కానీ ఆ సినిమా నిరాశ పరిచింది. అయితే బాలయ్య లెజెండ్ సినిమాలో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. లెజెండ్ సినిమా తో వచ్చిన సక్సెస్ కారణంగా ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తుందని అంతా భావించారు. కానీ లెజెండ్ సినిమా యొక్క సక్సెస్ ను సోనాల్ చౌహాన్ సద్వినియోగం చేసుకోలేక పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు సోనాల్ నటన పరంగా పలు సినిమాలో మెప్పించింది కానీ ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోతుంది. ఈ మధ్య కాలంలో ఆఫర్లు తగ్గినా కూడా వార్తల్లో మాత్రం ఉంటూనే ఉంది. కారణం సోనాల్ యొక్క అందం. ఇన్ స్టా గ్రామ్ లో ఈమె షేర్ చేసిన ఫోటోలు మరియు వీడియోలు ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉన్నాయి. ముఖ్యంగా ఈమె స్కిన్ షో ఫోటోలు కన్నుల విందు చేస్తున్నాయి. తాజాగా టాప్ ను ఇంకాస్త పైకి అన్నట్లుగా మడిచి నడుము అందాన్ని చూపిస్తూ హొయలు పోతూ కన్నుల విందు చేస్తుంది. ఆకట్టుకునే అందం తో ఈమె సొంతం అవ్వడంతో అంతా కూడా ఈ ఫోటోలను తెగ లైక్ చేస్తున్నారు. ఈ స్థాయిలో కవ్విస్తూ ఉంటే మళ్లీ ఈమెను తెలుగు లో స్టార్ ఫిల్మ్ మేకర్స్ కోరుకునే అవకాశాలు ఉన్నాయి. పూర్తిగా టాలీవుడ్ కు దూరం అవ్వకుండా అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉంది. ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటిస్తుందేమో చూడాలి.

# కృతిశెట్టి.. గ్లామర్ డోస్‌తో చంపేస్తోందిగా..



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా ఎదిగేందుకు కృతి శెట్టి తెగ ప్రయత్నిస్తోంది. ఈ క్యూట్ అండ్ హాట్ బ్యూటీ ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ కావడంతో కృతి క్రేజ్ బాగా పెరిగిపోయింది. ఈ సినిమా విడుదల సమయంలో కృతి జస్ట్ టీనేజ్ గర్ల్. దీంతో చాలా ఫ్రెష్ లుక్ తో కనిపించి ఆకట్టుకుంది. అందం అమాయకత్వం కలబోసినట్లుగా ఉండటంతో అందరికీ తెగ నచ్చేసింది. అప్పటి నుంచి చాలా కాలం అందరూ బేబమ్మ జపమే చేశారు.ఆ తర్వాత ఈ బ్యూటీకి ఆఫర్లు బాగానే క్యూ కట్టాయి. వరసగా కుర్ర హీరోల సరసన నటించేసింది. శ్యామ్ సింగరాయ్ బంగార్రాజు సినిమాలు హిట్ అయ్యాయి. కానీ ఆ తర్వాత మాచర్ల నియోజకవర్గం వారియర్ తాజాగా కస్టడీలు ఫ్లాప్ లు కావడంతో ఆమె గ్రాఫ్ కాస్త వెనకపడింది. అందుకు ఈ సారి నుంచి సినిమాల ఎంపిక విషయంలో చాలా కేర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. తన లుక్ మొత్తం కృతి మార్చేసింది. చాలా ఫిట్ గా మారింది. సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా మారింది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం మొదలుపెట్టింది. ఈ ఫోటోలు ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. మొన్నటి మొన్న చీరలో అందరినీ మెస్మరైజ్ చేసిన ఈ బ్యూటీ తాజాగా లెహంగాలో మెరిసింది. బ్రౌన్ కలర్ పింక్ ఫ్లోరల్ కాంబినేషన్ లెహంగాకి మల్టీ కలర్ స్లీవ్ లెస్ జాకెట్ తో పెయిర్ చేసింది. హెయిర్ పోనీటైల్ గా టై చేసింది. ఇక చెవులకు పెద్ద జంకాలు ధరించింది. తన నడుము అందాల వరకు చూపిస్తూ ఫోటోలు షేర్ చేసింది.

కాగా దానికి ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు ఆకట్టుకుంటోంది. మళ్లీ ఫ్రెష్ గా స్టార్ట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఫ్రెష్ గా స్టార్ట్ చేయడం అంటే కొత్త ప్లేస్ కి మారడం కాదని మైండ్ సెట్ మార్చుకోవడం అంటూ పేర్కొనడం గమనార్హం. ఈ ఫోటోలు ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం వరస ఫ్లాప్ లో డీలా పడిన కృతికి ఓ స్టార్ హీరోలో నటించే అవాకశం వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో కృతి పాత్ర కాస్తా గ్లామరస్గా ఉంటుందట. అందులో భాగంగా ఓ సన్నివేశంలో కథకు తగ్గట్లు కృతి బికినీలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమాలో బికినీ ధరించేందుకు నిర్మాతలు కృతికి రూ. 4 కోట్లు ఇచ్చేందుకు రెడీగా ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి కేవలం రూమర్స్ మాత్రమే. దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# ప్రేమ కోసమే పుట్టినోడు సత్యప్రేమ్.. కానీ!?




# ఫ్యాషనిస్టా జాన్వీ.. ఆ కటింగ్‌లోనే ఉంది మజాక్!



ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ ని అనుకరించడంలో నేటితరం కథానాయికలు ఒకరితో ఒకరు పోటీపడుతున్నారు. ముఖ్యంగా శ్రీదేవి నటవారసురాలిగా వెండి తెరకు పరిచయమైన జాన్వీ కపూర్ నటవారసుల్లోనే ట్రెండీ ఫ్యాషనిస్టాగా వెలిగిపోతున్న సంగతి తెలిసిందే. నిరంతరం ఫ్యాషన్ సెన్స్ పరంగా గేమ్ ని పీక్స్ కి చేర్చడంలో జాన్వీ కపూర్ ఎప్పుడూ విఫలం కాలేదు. బికినీ ధరించినా.. స్విమ్ సూట్ లో హొయలొలికించినా లేదా ట్రెడిషనల్ శారీలో గుబులు పెంచినా జాన్వీ స్టైలే వేరు. చిట్టి పొట్టి నిక్కర్లలో స్పెషల్ ట్రీట్ కి అసలు కొదవే లేదు. తాజాగా జాన్వీ ధరించిన చినుగుల పచ్చ గౌను అంతే ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. డార్క్ గ్రీన్ డిజైనర్ గౌనులో జాన్వీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. నిజానికి మామ్ శ్రీదేవిలానే చామనఛాయలో కనిపించే జాన్వీ ఈ స్పెషల్ డ్రెస్ లో సంథింగ్ హాట్ గా కనిపిస్తోందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. జాన్వీ కెరీర్ మ్యాటర్ కి వస్తే .. వరుసగా రిలీజ్ కి రానున్న డిస్నీ సినిమాలకు ప్రమోటర్ గా భారీ కాంట్రాక్టును కుదుర్చుకుంది.

సినిమాల పరంగా జాన్వీ కపూర్ చివరిసారిగా మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన సర్వైవల్ థ్రిల్లర్ చిత్రం –మిలిలో కనిపించింది. ఈ చిత్రం 2019లో వచ్చిన మలయాళ చిత్రం హెలెన్‌కి రీమేక్. ఈ చిత్రాన్ని బోనీ కపూర్ సమర్పణలో జెడ్ స్టూడియోస్ నిర్మించింది. ఇందులో జాన్వీ కపూర్ సన్నీ కౌశల్ – మనోజ్ పహ్వా నటించారు. తదుపరి బవాల్–'మిస్టర్ అండ్ మిసెస్ మహి–30 లాంటి భారీ ప్రాజెక్ట్ లు చేస్తోంది. జాన్వీ కపూర్– వరుణ్ ధావన్ జంటగా నటించిన బవాల్ చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహించారు. ఎన్టీఆర్ 30 చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.

తన పేరు లోనే ప్రేమ్ ఉంది. తన ప్రేమ లో సత్యం ఉంది. అందుకే అతడి పేరు సత్యప్రేమ్. మరి అతడు ప్రేమిస్తే ఆ కథను సత్య ప్రేమ్ కి కథ అని పిలవొచ్చు. ఇదే టైటిల్ ని ఎంపిక చేసుకుని ఒక పేద యువకుడి ప్రేమకథ లో మలుపులు ట్విస్టుల తో సినిమా ని తెరకెక్కించారు. 'సత్య ప్రేమ్ కి కథ' అనేది టైటిల్. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడు. భూల్ భులయా 2తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన కార్తీక్ ఆర్యన్ సరసన కియరా అద్వాణీ కథానాయిక. రెండు నిమిషాల ముప్పై సెకనుల ట్రైలర్ ఆద్యంతం సత్య ప్రేమ్ తాలూకా ప్రేమకథ ను అందంగా ఆవిష్కరిస్తుంది. ఇది గుజరాతీ జంట ప్రేమకథ. తాను ప్రేమించడాకనికే పుట్టానని నమ్మే వ్యక్తికి అతడి ప్రేయసి ఈజీ గానే కనెక్టవుతుంది. ఇద్దరి మధ్యా చనువు జోకులు సరదాలు అన్నీ బాగానే ఉంటాయి. కానీ ఇంతలోనే కథ లో బోలెడన్ని ట్విస్టులు టర్నులు. అందరు యువకుల్లానే తన ప్రేమ ను గెలిపించుకునేందుకు సత్య ప్రేమ్ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? అన్నది థియేటర్లలో చూడాలి. సవాళ్లు ఎదురవ్వని ప్రేమకథలో అంత కిక్కుండదు. కానీ సత్య ప్రేమ్ లవ్ స్టోరి లో కిక్కు ఉందా లేదా అన్నది తెర పైనే చూసి తెలుసుకోవాలి. సమీర్ విద్వాన్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సాజిద్ నడియాద్వాలా సమర్పణలో నమః పిక్చర్స్ నిర్మించింది. ఈ చిత్రాని కి సంగీతం తనిష్క్ బాగ్చి– మనన్ భరద్వాజ్– పాయల్ దేవ్ అందించగా.. అయనంక బోస్ సినిమాటోగ్రఫీని అందించారు.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015.